

## అభిషేక్ విధ్వంసక సెంచరీ.. పంజాబ్‌పై సన్‌రైజర్స్ రికార్డు విజయం

సన్‌రైజర్స్ ఆటగాళ్లు రెచ్చిపోతే కొండంత లక్ష్యమైనా కరగాల్సిందే. గత సీజన్‌లో రికార్డు స్కోర్‌తో చరిత్ర సృష్టించిన ఆరెంజ్ ఆర్మీ.. తమకు తామే సాటి అని చాటుతూ ఉప్పల్ స్టేడియంలో 245 పరుగుల టార్గెట్‌ను ఊది పడేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(100) పంజాబ్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ వీరోచిత శతకం సాధించాడు. ఉప్పల్ స్టేడియం నలువైపులా బౌండరీలతో అలరించిన అభిషేక్... ట్రావిస్ హెడ్(66)తో తొలి వికెట్‌కు 171 రన్స్ జోడించి పంజాబ్ ఆశలపై నీళ్లు హెడ్ ఔటయ్యాక హెన్రిచ్ క్లాసెన్(21 నాటౌట్)తోడుగా హైదరాబాద్‌ను గెలుపు దిశగా నడిపించిన అభిషేక్.. విజయానికి 24 పరుగుల దూరంలో ఔటయ్యాడు. అయితే.. ఇషాన్ కిషన్(9 నాటౌట్) జతగా క్లాసెన్ లాంఛనం ముగించారు. దాంతో, కమిన్స్ సేన రికార్డు ఛేదనతో ఈ ఎడిషన్‌లో రెండో విజయం ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ 18వ సీజన్‌లో ఎట్టకేలకు సన్‌రైజర్స్ ఓపెనర్లు ఫామ్‌లోకి వచ్చారు. తాము ఆడితే ఎలా ఉంటదో చూపించారు. 17వ సీజన్‌లో పవర్ ప్లేలోనే 120 కొట్టిన ఓపెనర్లు అభిషేక్ శర్మ(141), ట్రావిస్ హెడ్(66)లు రికార్డు ఛేదనలో పోటాపోటీగా ఆడారు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన తొలి ఓవర్లో ట్రావిస్ హెడ్(30) రెండు బౌండరీలు బాదాడు. యాన్సెస్ బౌలింగ్‌లో బ్యాట్ ఝులిపించిన అభిషేక్ శర్మ(56) 4 ఫోర్లు సంధించి 16 రన్స్ పిండుకున్నాడు.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
ఆదివారం
13.04.2025

సంపుటి : 15 సంచిక: 214
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


## జై హనుమాన్.. జై భజరంగ్ భళీ

- గ్రేటర్ సిటీలో కనులపండువగా హనుమాన్ శోభాయాత్ర
- గౌలిగూడ నుంచి తాడ్ బండ్ హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీ
- భారీగా తరలివచ్చిన భక్తులు.. జై హనుమాన్ నినాదాలు
- ఆర్టీసీ క్రాస్ లో శోభాయాత్రకు స్వాగతం పలికిన ముస్లిం సోదరులు
- శోభాయాత్రకు 17 వేల మంది పోలీసుల బందోబస్తు



**చట్టం, హైదరాబాద్:** హనుమాన్ జయంతి సందర్భంగా గ్రేటర్ సిటీలో హనుమాన్ శోభాయాత్ర కనుల పండువగా సాగింది. శనివారం ఉదయం గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. శోభాయాత్ర కోసం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై వీర హనుమాన్ విగ్రహాన్ని చేర్చారు. వీహెచ్‌పీ జాతీయ నేత శ్రీరామ్ విలాస్ దాస్ వేదాంత్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. వేలాది మంది భక్తుల కోలాహలం నడుమ శోభాయాత్ర సాగింది. ఎండ వేడిని సైతం లెక్క చేయకుండా భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు. గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. హనుమాన్ శోభాయాత్రకు 17 వేల మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. సిటీ సీపీ సీవీ ఆనంద్ ఉదయం గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో హనుమాన్ శోభాయాత్రకు ముస్లిం సోదరులు స్వాగతం పలికి మతసామరస్యాన్ని చాటారు. రాత్రి 8 గంటలకు తాడ్ బండ్ లోని హనుమాన్ ఆలయం వద్ద ఈ యాత్ర ముగిసింది. మరోవైపు, కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన వీర హనుమాన్ యాత్ర సైదాబాద్, మాదన్నపేట మీదుగా సాగింది.

# నేలకు ఒరిగిన వనజీవి

- ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా రామయ్య కన్నుమూత
- ఖమ్మం జిల్లాలోని స్వగ్రామంలో గుండెపోటుతో తుదిశ్వాస
- వనజీవిగా.. ప్రకృతి ప్రేమికునిగా.. చెట్ల మనిషిగా గుర్తింపు
- జీవితమంతా మొక్కలు నాటి పెంచిన రామయ్య
- కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర
- 2013లో డాక్టరేట్.. 2017లో పద్మశ్రీ పురస్కారం
- మనవళ్లకు మొక్కల పేర్లు పెట్టిన రామయ్య
- ఆయన మృతికి సంతాపం తెలిపిన ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్, చంద్రబాబు
- రామయ్యను కడసారి చూసేందుకు తరలివెళ్లిన ప్రకృతి ప్రేమికులు, రాజకీయ ప్రముఖులు
- సొంతూరు రెడ్డిపల్లిలో నేడు అంత్యక్రియలు



**చట్టం , ఖమ్మం:** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య(85) కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందారు. మొక్కల ప్రేమికుడు రామయ్య, ఇంటిపేరునే వనజీవిగా మార్చుకున్నారు. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. వనజీవి రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి. కోటికి పైగా మొక్కలు నాటి ఆయన సరికొత్త చరిత్రను సృష్టించారు. 2017లో ఆయన పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. రోడ్ల పక్కన, పాఠశాలలు, ఆసుపత్రులు, దేవాలయాల్లో వనజీవి రామయ్య మొక్కలు నాటేవారు. 1960 నుంచి వృక్షాలు పెంచడమే జీవితంగా మార్చుకున్న ఆయన, కోటికి పైగా మొక్కలు నాటారు. 2 వేలకు పైగా పాఠశాలల్లో ఆయన నాటిన వృక్షాలు ఉన్నాయి. తోటి వారినీ మొక్కలు పెంచాలంటూ ఆయన ప్రోత్సహించేవారు. చెట్టు రూపంలో తయారు చేసిన ఫ్లకార్డును ధరించి కడదాకా వృక్షో రక్షతి రక్షితః అని ప్రచారం చేశారు. రామయ్య మృతిపై ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సీఎం రేవంత్, చంద్రబాబు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు.

**60 వరకు పాటలు.. 2 వేల సూక్తులు..**

రామయ్య చదివింది ప్రాథమిక విద్యనే అయినా చెట్లే మానవ ప్రగతి మెట్లని బాల్యంలోనే గ్రహించారు. మొదట్లో మహనీయుల జయంతి, వర్ధంతుల రోజు మొక్కలు నాటిన వనజీవి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో పెంపకం చేపట్టారు. చెట్టు గొప్పదనాన్ని తెలిపేలా 60 వరకు పాటలు, 2 వేలకు పైగా సూక్తులు రాశారు. మొదట్లో మొక్కలు నాటుతుంటే అందరూ చూసి నవ్వినా అలాంటి వారిని పట్టించుకోకుండా పచ్చని వనాలే లక్ష్యంగా మొక్కలతోనే సహజీవనం చేశారు. ఎవరు తన ఇంటికి వచ్చినా రామయ్య మొక్కలను బహుమతిగా ఇచ్చేవారు. రుతువులకు అనుగుణంగా విత్తనాలు సేకరించి మొక్కలను నాటేవారు. దేశానికి ప్రతిభావంతులైన పౌరులేకాదు బండరాళ్లనైనా పెకిలించి చెట్లను పెంచే పౌరులు అత్యవసరమని భావించేవారు రామయ్య. ప్రతి తల్లి తన పిల్లలతో మూడు మొక్కలు నాటించాలని హితోబోధ చేశారు.

**కుటుంబభారాన్ని మోస్తూనే..**

వనజీవి రామయ్య కు భార్య జానకమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. విశేషం ఏంటంటే.. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టాడు. ఒకామె పేరు చందనపుష్ప. ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు వనజీవి రామయ్య.

**ఎక్కడా అలసిపోలేదు..**

రామయ్య యువతరం నుంచి నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా దర్శనమిస్తున్నాయి. ఎండకాలం వచ్చిందంటే రామయ్య అడవుల్లోనే ఎక్కువ సమయం గడుపుతుంటారు. వయసు మీద పడుతున్నా కూడా అడవుల వెంట తిరుగుతూ వివిధ రకాల విత్తనాలను సేకరించేవారు. వాటన్నింటిని బస్తాల్లో నింపి ఇంటి దగ్గర నిల్వ చేసేవారు. అందులో ఎవరికీ తెలియని చెట్ల విత్తనాలే ఎక్కువగా ఉండేవి. తొలకరి చినుకులు పడగానే మొక్కలు నాటే కార్యక్రమంలో మునిగిపోయేవారు. తాను మొక్కలను పెంచడం మాత్రమే కాదు.. పదిమందికి విత్తనాలు పంచి పెంచమని సూచించారు. బంధువుల ఇళ్లలో పెళ్ళిళ్ళకు వెళ్ళినా సరే మొక్కలను, విత్తనాలను బహుమతులుగా ఇచ్చి పెంచమని ప్రోత్సహించే వారు. ఆ మధ్య ఆయనకు ఓ యాక్సిడెంట్ అయ్యింది. ఆ వాహనదారుడిని శిక్షించే బదులు అతనితో వంద మొక్కలు నాటించాలని పోలీసులను ఆయన కోరారు. అలాగే.. రైతు బంధు, దళిత బంధులాగా హరిత బంధు కూడా ఇప్పించాలంటూ బీఆర్ఎస్ హయాంలో ఆయన ఓ విజ్ఞప్తి కూడా చేశారు.

**రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ..**

పర్యావరణ పరిరక్షణకు రామయ్య చేస్తున్న కృషిని గుర్తించిన అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ 2013లో డాక్టరేట్ ప్రదానం చేసింది. నాటి ప్రధాని పీవీ సహా గవర్నర్లు, ముఖ్యమంత్రుల నుంచి సత్కారాలు అందుకున్నాడు. రాష్ట్ర రెండో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాన రామయ్య సేవల్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు జ్ఞాపికను బహుకరించింది. రామయ్య చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2017లో పద్మశ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును వనజీవి రామయ్య ఢిల్లీలో అందుకున్నారు.ప్రభుత్వ, ప్రైవేటు అవార్డులు, 3వేల షీల్డ్‌లను వనజీవి రామయ్య పొందారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి ప్రకృతి ప్రేమికులు, ప్రజలు రెడ్డిపల్లిలోని ఆయన ఇంటికి తరలి వస్తున్నారు. పలువురు రాజకీయ నేతలు రామయ్యకు నివాళి అర్పిస్తున్నారు. నేడు రెడ్డిపల్లిలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి.

## ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- బంజారాహిల్స్ పీఎస్ లో కంప్లయింట్ చేసిన ఆమె భర్త
- చంద్రకిరణ్ అనే వ్యక్తిపై కేసు నమోదు



**చట్టం , హైదరాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఆమె భర్త శ్రీనివాస ప్రసాద్ కంప్లయింట్ చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. 'చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం బీజేపీలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. బీజేపీలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న డబ్బు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈ క్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి' అని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు వివిధ సెక్షన్ల కింద పోలీసులు చంద్రకిరణ్ పై కేసు నమోదు చేశారు.

## ఏఐ వీడియోలతో తప్పుడు ప్రచారం హెచ్ సీయూ భూముల్లో ఏనుగులు ఉన్నాయా?

- ప్రైవేటు పరం కాబోతున్న 400 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వమే కాపాడింది
- ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నరు
- ఐసీఐసీఐ నుంచి ఎలాంటి లోన్లు తీసుకోలేదు
- మంత్రి శ్రీధర్ బాబు కామెంట్స్

**చట్టం, హైదరాబాద్:** ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు వైరల్ చేసి తప్పుడు ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**రేవంత్ రెడ్డే సీఎం..**

సీఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని, ఆయనే ఉండి తీరుతారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని కితాబిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులేనని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్ లో సమీక్ష



నిర్వహించారంటూ వచ్చిన వార్తలను శ్రీధర్‌బాబు తోసిపుచ్చారు. ఆమె ఎలాంటి సమీక్ష నిర్వహించలేదన్నారు. 'మమ్మల్ని కలవడానికే మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్ కు వచ్చారు. అక్కడికి ఎవరైనా రావొచ్చు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కూడా సెక్రటేరియట్ కు వస్తారు' అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# రాజాసింగ్ కట్టర్ కార్యకర్త

- ఆయన బీజేపీలో సీనియర్ లీడర్
- మేమంతా ఒక్కటే.. ఎలాంటి విభేదాలు లేవు
- హిందూ సమాజ ఐక్యత కోసం పోరాడిన నేత రాజాసింగ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కామెంట్స్
- గోషామహల్ ఎమ్మెల్యేతో కలిసి ఆకాశ్ పురి హనుమాన్ గుడిలో పూజలు

**చట్టం , హైదరాబాద్:** హిందూ సమాజ సంఘటితం అయ్యేందుకు పోరాడే నేత రాజా సింగ్ అని..ఆయన బీజేపీలో సీనియర్ లీడర్ అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. రాజాసింగ్ బీజేపీ కట్టర్ కార్యకర్త అని.. తామంతా ఒకటేనని, తమ మధ్య ఎలాంటి విభేదాల్లేవని చెప్పారు. శనివారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి హైదరాబాద్ లోని ఆకాశ్‌పురి హనుమాన్ గుడిని బండి సంజయ్ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనతో మీడియాతో మాట్లాడారు. హిందూ సంస్కృతి ప్రమాదంలో పడిన ప్రతిసారి రాజాసింగ్ ప్రాణాలకు తెగించి పోరాడారన్నారు. ఇక నుంచి రాజాసింగ్ పార్టీ లైన్‌లో ఉంటారని అన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొంటారని బండి సంజయ్ ప్రకటించారు. ఈ ఎన్నికలను బీజేపీ శ్రేణులంతా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒకవైపు ఉంటే.. బీజేపీ ఒక్కటే ఒకవైపు ఉందన్నారు. కార్పొరేటర్లంతా ఆలోచించి ఓటు వేయాలని బండి సంజయ్ సూచించారు. హెచ్‌సీయూ భూముల



బ్రోకర్ ఎవరో కేటీఆర్ బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి ఆధారాలు బయటపెట్టే ధైర్యం కేటీఆర్‌కు లేదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

**రాజాసింగ్ ను కలిసిన గౌతమ్ రావు**

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ గత కొంతకాలంగా పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజాసింగ్‌కు బుజ్జగించేందుకు బండి సంజయ్ రంగంలోకి దిగారు. పాతబస్తీలోని ఆకాశ్ పురి హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన అనంతరం రాజాసింగ్‌తో సమావేశం అయ్యారు. మళ్లీ తిరిగి బీజేపీ కార్యక్రమాలకు అందుబాటులో ఉండాలని బండి సంజయ్ కోరారు. మెల్లగా సమస్యలన్నీ అవే సర్దుకుంటాయని హామీ ఇచ్చారు. అయితే, బండి సంజయ్ సమక్షంలో హైదరాబాద్ స్థానిక సంస్థల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు సైతం రాజాసింగ్‌ను కలిశారు.

# దుమ్మురేపిన సన్ రైజర్స్

- సొంతగడ్డపై పరుగుల వరద
- 246 పరుగుల భారీ టార్గెట్ ను ఛేదించి పంజాబ్ పై గ్రాండ్ విక్టరీ
- సెంచరీ కొట్టిన అభిషేక్ శర్మ
- ఫోర్లు, సిక్స్ లతో విధ్వంసకర బ్యాటింగ్
- ఎస్ ఆర్ హెచ్ ఫ్యాన్స్ కు ఐఫీస్ట్ ను ఇచ్చిన మ్యాచ్

**చట్టం , హైదరాబాద్:** సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ సత్తా చాటింది. అభిషేక్ శర్మ సిక్స్‌లతో చెలరేగడంతో పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 246 భారీ టార్గెట్‌ను 8 వికెట్ల తేడాతో ఈజీగా చేజ్ చేసింది. 246 రన్స్ టార్గెట్ తో బ్యాటింగ్ ఆరంభించిన సన్ రైజర్స్ 18.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 141, హెడ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. ఉప్పల్ స్టేడియంలో పరుగుల వరద పారించారు. సన్ రైజర్స్ ఫ్యాన్స్ కు ఈ మ్యాచ్ ఐఫీస్ట్ ను ఇచ్చింది. పంజాబ్ బౌలర్లలో చాహల్, అర్షదీప్ చెరో వికెట్ తీశారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ నిర్ణీత 20ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 245 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (82; 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) చెలరేగాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (36; 13 బంతుల్లో 2 ఫోర్లు,



4 సిక్స్‌లు) అదే జోరును కొనసాగిస్తూ క్రీజులో ఉన్నంతసేపు విధ్వంసం సృష్టించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (42; 23 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) కూడా మెరుపులు మెరిపించాడు. చివర్లో స్టాయినిస్ (34*; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) దంచి కొట్టాడు. నేహల్ వధేరా (27) ఫర్వాలేదనిపించగా.. శశాంక్ సింగ్ (2), మ్యాక్స్‌వెల్ (3) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. సన్‌రైజర్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 4, ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టారు.

# ధరణికి గుడ్ బై..రేపటి నుంచే భూ భారతి

- ఈ నెల 14న అమల్లోకి తీసుకురానున్న రాష్ట్ర ప్రభుత్వం
- పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన 3 మండలాల్లో ఈ–పోర్టల్
- ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించాలి
- ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ బాధ్యతలను తీసుకోవాలి
- జనాల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూ భారతి పోర్టల్ డిజైన్ చేసినట్లు వెల్లడి
- సెక్రటేరియట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి

**చట్టం , హైదరాబాద్:** రాష్ట్రంలో భూ భారతి అమలుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 14 నుంచి అమలు చేయబోతున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్‌ను డిజైన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈ నెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో శనివారం సెక్రటేరియట్ లో సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను అందుబాటలోకి తీసుకురానుంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు. భూభారతి పోర్టల్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు.



**ఆర్వోఆర్2025..**

ఆర్వోఆర్2020 స్థానంలో ఆర్వోఆర్2025 'భూభారతి' చట్టాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అమల్లోకి తీసుకురానున్నారు. దీంతోపాటు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్ల పోర్టల్ 'ధరణి' స్థానంలో భూభారతి పోర్టల్ సైతం అందుబాటులోకి రానుంది. ఈ నెల 14న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేతులు మీదుగా నూతన చట్టం, పోర్టల్‌ను ఆవిష్కరించేందుకు రెవెన్యూశాఖ ఏర్పాట్లు చేస్తోంది. కొత్త చట్టం అమలు, నియమ.. నిబంధనలపై అదే రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ప్రత్యేక పూజలు చేసిన ఏసిపి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని పెర్కిట్ కోటార్మూర్ ప్రాంతంలో గల శివ పంచాయతన హనుమాన్ ఆలయంలో శనివారం రోజు హనుమాన్ జయంతి సందర్భంగా ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వారికి అర్చన చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆర్మూర్ పట్టణ, ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హనుమాన్ జయంతి లో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతరావు



**చట్టం మద్నూర్ ;** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నాడు మద్నూర్ మండలం సలాబత్ పూర్ (మీర్జాపూర్) హనుమాన్ ఆలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.. ఎమ్మెల్యే పేరిట నాయకుల పేరిట అర్చన చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు. రామభక్తుడు, వాయునందనుడు, పవనసుతుడు అయిన ఆంజనేయుడి అనుగ్రహం, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని.. హనుమంతుడి దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు . ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు..



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ బిచ్కుంద మండల కేంద్రంలోని వివిధ హనుమాన్ ఆలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. బిచ్కుంద మండలంలోని మల్కాపూర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా భజన కార్యక్రమము మరియు ఉదయం 6 గంటలకు జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు గులాలతో హనుమాన్ దేవునికి పూజ, అభిషేకం చేసినారు. ప్రతి సంవత్సరం లాగానే మందిరం ఆవరణలో ఉన్న ధ్వజస్తంభంపై కొత్త జెండాను ను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు హారతి చేసినారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసినారు. ఈ మందిరానికి చిన్న దడిగి, చిన్న దేవాడ, పెద్ద దడిగి గోపనపల్లి, బిచ్కుంద తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద మొత్తంలో హాజరై హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగస్వాములై దేవుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, హనుమాన్లు, సాయిలు, తుకారం, హనుమారెడ్డి భద్రు పాంచాల్ మరియు మాల్కారి భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెద్ద బజార్ ముదిరాజ్ సంఘం హనుమాన్ మందిరం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి స్వామివారికి పంచామృతాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించి, పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని పెద్ద ఎత్తున భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం పెద్ద మనుషులు, గౌరవ సభ్యులు, గంగపుత్ర సంఘం పెద్దలు, గౌరవ సభ్యులు, దాతలు, పెద్ద బజార్ కాలనీవాసులు, భక్తులందరూ పాల్గొన్నారు.

## పలు ఆలయాల సందర్శించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని పలు హనుమాన్ మందిరాలైన మామిడిపల్లి హనుమాన్ మందిర్, కొటార్మూర్(శివాలయం) హనుమాన్ మందిర్, జంబి హనుమాన్ మందిర్, మీది బజార్ కాశి హనుమాన్ మందిర్, లాలి గడి హనుమాన్ మందిర్, సిద్ధుల గుట్ట లోని హనుమాన్ మందిర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ హనుమాన్ మందిరాలలో శ్రీ ఆంజనేయ స్వామికి అర్చన చేసి ఆశీర్వాదం తీసుకున్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం



**చట్టం జుక్కల్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గంలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ..ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు సీఎంసీ వెల్లూరు నుండి వైద్య బృందం క్యాంపు కార్యాలయానికి విచ్చేసి ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని,అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు..

## బాసరలో ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం



**చట్టం, బాసర :** బాసర మండల కేంద్రంలో మండల విద్యాధికారి జి మైసాజి ఆధ్వర్యంలో శనివారం ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 20252026 విద్యా సంవత్సరానికి స్వయం సహాయక బృందం (ఐకెపి) ద్వారా పాఠశాల యూనిఫాం కుట్టించడం గురించి పాఠశాలలో బోధన, తదితర విషయాలపై మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) బాసర్‌లో సమీక్షించారు, ఈ సమావేశంలో ఎంఎన్ఓ నర్సారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, రాజయ్య, జిహెచ్ఎం బాలికల పాఠశాల బాసర కౌర బాసర్ మండలం నుండి ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత ప్రధాన ఉపాధ్యాయులకు ఐకెపి సిబ్బంది గంగారెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది స్వాతి సీసీఓ మహేష్ సీసీ, బాసర మండల పరిధిలోని వివిధ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యారంగంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో PDSU జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి విజయవంతం చేయాలని స్థానిక గెస్ట్ హౌస్ లో పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా PDSU జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ 1970వ దశాకంలో కామ్రేడ్ జార్జ్ ఇచ్చిన సమర నినాదం జీ నా హై తో మార్నా సీఖో.. కదం కదం ఫర్ లద్న సీఖో... సూటిగా చెప్పాలంటే ఆచరణ, జ్ఞానం, పోరాటం, త్యాగం, నిజాయితీ, విలువలు, సాహసం వీటన్నింటి సమహారమే జార్జి. జార్జి ఉస్మానియా యూనివర్సిటీలో PDSU సంస్థను స్థాపించి మనువాద శక్తుల ఆరాచకపు ఆధిపత్యాన్ని ఎదిరించి అణగారిన వర్గాల విద్యార్థులకు బిగి పిడికిలి జెండాను అందించాడు. క్యాంపస్ లో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికల్లో విజయ పతాక ఎగరవేశాడు. ఫ్రెంచ్ విద్యార్థుల తిరుగుబాటు వియత్నం విప్లవ పోరాటాలు, శ్రీకాకుళం, నక్సలబరి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల ప్రభావంతో జార్జి విప్లవ పంథాను ఎంచుకున్నాడు. విప్లవాల అనుభవాలను అధ్యయనం చేసి ఆచరణలోకి తీసుకురావాలనుకున్నాడు. తద్వారా దేశంలో దోపిడీ సమాజాన్ని కూల్చి సమానత్వ సమాజాన్ని నిర్మించాలనుకున్నాడు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్య కాషాయి కరణ వైపు వేగంగా అడుగులు వేస్తున్నది. 21(8) అధికరణం ప్రకారంగా ప్రభుత్వ నిధులతో నడిచే ఏ సంస్థలో కూడా మత బోధనలు చేయరాదని రాజ్యాంగం తెలియజేస్తుంది. జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా ఆయన అమరత్వాన్ని విషాద జ్ఞాపకంగా కాకుండా మరో పోరాటం ఉత్తేజంగా తలుచుకుంటూ ఏప్రిల్ 10 నుండి 14 వరకు జార్జి ప్రసంగికత నేటి విద్యార్థులకు వివరిస్తూ విద్యలో మనువాద భావజాలాన్ని వ్యతిరేకిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా సభ్యులు సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

▶ **జిల్లా ఉత్సవ కన్వీనర్ సాల్లి రమేష్**

**చట్టం, బైంసా :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవాల జిల్లా కన్వీనర్ సాల్లీ రమేష్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 13 నుండి 25 వరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13న జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలు గ్రామాల్లో ద్విచక్ర వాహనాల ప్రదర్శన, అంబేద్కర్ విగ్రహాల శుద్ధి చేపట్టి, 14న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి రాజ్యాంగ పీఠిక సామూహికంగా చదవాలని కోరారు. విద్యార్థులకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకత వివరించాలని, విద్యావేత్తలతో సెమినార్లు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, రాష్ట్ర




నాయకులు అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడి సెమ్మరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడెపు సుధాకర్, దశరథ పోశెట్టి, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్ పాల్గొన్నారు.

## మల్లన్న కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని లోకేశ్వరం మండలం మన్మధ్ గ్రామంలో శనివారం మల్లన్న కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ పాల్గొన్నారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను స్వాగతించి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయానికి రహదారి కోసం సి. సి. రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తానన్నారు. ఆలయ భూముల రక్షణకు కంచె ఏర్పాటు కోసం 10లక్షల రూపాయల నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, భైంసా మండల మాజీ జడ్పీటీసీ పండిత్ రావ్ పటేల్, లోకేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు



సాయన్న, రాజుర ఎంపీటీసీ పోతన్న, దాసరి ప్రవీణ్, పృథ్వీ, లింగన్న, రాజారాం, నారాయణ, శంకర్ గౌడ్, సంఘ సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## మోకాలిపై ట్రిబుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంఖిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు నాలుగవ రోజు శనివారం మోకాలి పై నిలబడి వినూత్నంగా నిరసనలు తెలిపారు. సేవల క్రమబద్ధీకరణకు డిమాండ్ చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు మండుతున్న ఎండలను లెక్కచేయకుండా తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ నిరసనలో భాగంగా వారు మోకాలిపై కూర్చుని ప్రభుత్వాన్ని తమ సేవలను క్రమబద్ధీకరించాలని విన్నవించారు.గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వానికి విశ్వసనీయంగా సేవలందిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండడం తీవ్రంగా గమనించదగిన విషయం అని వారు పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉన్న తమని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ విన్నపాన్ని ఆలస్యం చేయకుండా శ్రద్ధగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం



లో ఉపేందర్, కృష్ణ ప్రసాద్, ఖలీల్, రవికుమార్, శంకర్, కాశన్న, విట్టల్, రాకేష్ రెడ్డి, కార్తీక్, లకుమ, నాగమణి, అనుష, ప్రణయ తదితరులు పాల్గొన్నారు.

## ఎం బి కాలనీలో అభయాంజనేయ మందిర నిర్మాణానికి భూమి పూజ

**చట్టం, భైంసా:** భైంసా పట్టణంలోని ఎన్ బి నగర్ కాలనీలో శనివారం అభయాంజనేయ మందిర నిర్మాణానికి ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని విడనాడి మంచి మార్గాన్ని ఎంచుకుంటే భక్తితో ప్రతిరోజు ఆంజనేయస్వామి సేవిస్తే మన అన్ని కార్యకలాపాలు ముందుకు సాగుతామని అదే విధంగా ప్రతి కాలనీ గ్రామం పట్టణం నగరమైన ఆంజనేయస్వామి లేక ఏ దేవునికైనా పూజలు చేయవచ్చని ఇక్కడ అద్భుతమైన అభయ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం చేయడం కమిటీ సభ్యులకు కాలనీవాసులకు చాలా సంతోషకరమైన విషయమని వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసుల ఉద్దేశించి ప్రభుత్వం తరఫున ఆలయనిర్మానానికి సాయం అందేలా కృషి చేస్తానన్నారు. కాలనీవాసుల అందరు కలిసి ఆలయనిర్మానానికి పూనుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. భూమి పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో శశికాంత్, చక్రపాణి, కాలనీ మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షణముఖి హనుమాన్ వద్ద అన్నదానం

**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపాన గల దక్షిణముఖి హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ జయంతి శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి టెంకాయలు కొట్టి భక్తులు తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా హనుమాన్ జయంతి శుభ సందర్భంగా హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమ



ని అందరూ సుఖశాంతులతో సౌభాగ్యాలతో ఉండాలని కోరుతూ ఆంజనేయస్వామికి కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు మీకు అండగా మేముంటాం

▶ **కేజీబీవీ పాఠశాలలో ఒకరోజు విద్యార్థులతో పోలీసు బృందం**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి ::** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ కెజిబివి అనేది భారతదేశంలోని బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న బాలికల మాధ్యమిక పాఠశాల. గ్రామీణ ప్రాంతాల్లో అణగారిన వర్గాల్లో లింగ అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ లింగ అసమానతలను ఎలా చేస్తే మనం సాధ్యమైనంత వరకు ఆ పాఠశాల లోని విద్యార్థుల సమస్యలను నివారించ గలుగుతాము అని ఒక సరికొత్త ఆలోచన ఒరవడితో, కేవలం ఒక మహిళా ఉంటేనే ఆడపిల్లల సమస్య లను దగ్గరుండి అర్థం చేసుకుంటారనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను పర్యవేక్షణ అధికారులుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళా కానిస్టేబుల్ దత్తత తీసుకోవటం జరిగింది. ఇందులో భాగంగా నిన్న టి నుండి మహిళా సిబ్బంది స్కూల్ లో విద్యార్థినిలతో కలసి ఉండి రాత్రి వారితో బస చేయటం జరిగింది. వారితో ఉంటేనే వారి సాధక బాధలు తెలుస్తాయని, వారిని మానసికంగా ఉత్తేజపరచవచ్చని అక్కడే బస చేయటం జరిగింది. రాత్రి వారితో స్నేహపూర్వకంగా ఉంటూ వారికి జరుగుతున్న వార్షిక పరీక్షల గురించి, పరీక్షలు ఎలా రాయాలి , ఎలా ప్రిపేర్ కావాలి అనేది చెప్పటం జరిగింది. ఉదయమే మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా ఉత్తేజం కోసం యోగా కూడా చూపించటం జరిగింది. రాత్రి అక్కడే నిద్రించి దగ్గరుండి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వారితో కలిసి మెలిసి ఉండటంతో వారు చాలా సంతోషించారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని ముధోల్ గ్రామంలో ఇటీవల జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ముధోల్ కి చెందిన ఊరేకర్ పోతన్న కుటుంబాన్ని, అలాగే ఆష్టా గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబాల సభ్యులను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థికంగా మౌలిక సదుపాయాలు అన్ని కల్పించి మీ వెంట నేనుంటా అంటూ వారికి ఆత్మస్థైర్యాన్ని అందించారు. వీరి వెంట సతీష్, ఆకుల ముత్యం రెడ్డి, రమేష్, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. "ఈ విపత్తులో మీరంతా అధైర్యపడకండి. మేము మీతో ఉన్నాం," అని ఆయన తెలిపారు. ప్రభుత్వ సహాయం అందేలా తాను అవసరమైన చర్యలు తీసుకుంటానని కూడా హామీ ఇచ్చారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

▶ **బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**చట్టం, తూప్రాన్ :** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో గత 18 సంవత్సరాలుగా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని శనివారం తూప్రాన్ లోని మహంకాళి దేవాలయం ఆవరణ నుండి డీజే చప్పుడులతో హనుమాన్ భక్తి గీతాలతో వినాయక్ నగర్ మీదుగా క్రింది వాడకట్టు టాకీస్ రోడ్ నర్సాపూర్ చౌరస్తాలోని శివాజీ చౌక్ మీదుగా బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెరువు కట్ట పై వెలసిన హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ బైక్ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై సదానందంలు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు చిన్నల్లింగ్ కార్తీక్ గౌడ్, బిజెపి నాయకులు తాటి విట్టల్ అంజా గౌడ్ రాముని గారి మహేష్ గౌడ్, మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి పోతరాజు నాగరాజు, మాసాయిపేట సురేష్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మన్న సాయి ముదిరాజ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిద్ధ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**చట్టం, ముధోల్ :** ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి జన్మదిన సందర్భంగా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశానుసారంగా శనివారం ముత్యం రెడ్డి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే ఆధ్వర్యంలో ముత్యం రెడ్డి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ చెపించారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్, జాడే శ్రీనివాస్, సాహెబ్ రావు, రావి తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో నూతన సిసి రోడ్ల ప్రారంభం

▶ **బీసీ సెల్ అధ్యక్షులు జంగం రమేష్**

**చట్టం, బాసర ::** బాసర మండల కేంద్రం లోని శారద నగర్ లో శనివారం పి ఎస్ తెలుగు మీడియం పాఠశాల నుండి వాజీద్ ఇంటి వరకు నూతన సిసి రోడ్ పనులను బాసర మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జంగం రమేష్ ప్రారంభించారు. ఇటీవలే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద 5,00,000₹ లక్షల రూపాయల నిధులను విడుదల చేయించిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశాల మేరకు శారద నగర్ లోని సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. గ్రామస్తులు సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణ్ రావు పటేల్ కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్రమ్, మొహమ్మద్ హుజూర్, హైమద్, మాజీ వార్డ్ సభ్యులు మహమ్మద్ ఫరూక్, సయ్యద్ అమీర్, ఫహేద్, హుజుర్, మొహ్మద్ ఫకీర్, హైమద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS



# బంట్వారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లాపూరం శ్రీనివాస్

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బిఆర్ఎస్ భవన్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వికారాబాద్ నియోజకవర్గ బంట్వారం మండల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమావేశంలో భాగంగా మండల పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా దుర్గం చెరువు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఖాజా పాషా, యూత్ ప్రెసిడెంట్ గా చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేద్దామన్నారు, గతంలో లాగా పార్టీలో వర్గాలు ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు, సాధారణంగా ఏ పార్టీలో అయినా అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండడం సర్వసాధారణం కానీ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ




ప్రతిపక్షంలో ఉన్నా కూడా అధికారంలో ఉన్నప్పటి కంటే ఎక్కువ పోటీ నెలకొందన్నారు, పార్టీలో పదవిలో కొనసాగుతున్న ఏ వ్యక్తి అయినా అధిష్టానం యొక్క ఆదేశాల్ని శిరసావహించాలన్నారు, చెడుని చూశాక మంచి విలువ తెలుస్తుంది అన్నట్టుగా మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని చూశాక కేసీఆర్ విలువ ప్రజలకు తెలుస్తుందన్నారు, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలందరూ కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని ప్రస్తుతం మన పార్టీలో నకిలీ నాయకులు అందరూ వెళ్లిపోయి వికాసైనా నాయకులు మాత్రమే మిగిలారన్నారు, ప్రస్తుతం పార్టీలో ఉన్న నాయకుల్లో పార్టీ కోసం కష్టపడే చాలామంది భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండబోతున్నారు. ఇకపై పార్టీ బలోపేతానికి కృషి చేసే వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని భవిష్యత్తులో కూడా కేవలం పార్టీ బలోపేతానికి కృషి చేసే నికాసైన నాయకులు మాత్రమే పార్టీలో కొనసాగుతారని తెలంగాణలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు, ఈ సమావేశంలో TSEWIDC మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు నర్సింలు, వికారాబాద్ పట్టణ కార్య నిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, వికారాబాద్ మండలం కార్య నిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మాజీ ఎంపిటీసీ ప్రవీణ్, PACS మాజీ వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి, సీనియర్ నాయకులు విరయ్య, నాగరాజు, ఖలీమ్ పాషా, మబ్బు రాజు, ప్రభు కుమార్, అంజి, సుదర్శన్, నరేష్, మౌలాన, నాగిరెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**చట్టం, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నాలుగవ వార్డు దేవునిపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సమస్త దేవునిపల్లి గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయము ఎనిమిది గంటలకు సింధూర పూజ నిర్వహించి ఆంజనేయ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆశీస్సులు అందుకున్నారని, అలాగే మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ దేవునిపల్లి హనుమాన్ భక్త బృందం తెలియజేశారు. హనుమాన్ జయంతి వేడుకలో దేవునిపల్లి హనుమాన్ భక్త బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈజేఏసీ) ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ప్రవేశపెట్టాలని, మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా హామీలను అమలు చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ కామారెడ్డి చైర్మన్ నరాల వెంకటరెడ్డి, సెక్రెటరీ జనరల్ దేవేందర్, పంపరిప్రవీణ్ కుమార్, హనుమంత్ రెడ్డి, ముజీబఉద్దిన,సంతోష్ కుశాల్, నాగరాజు, సాయిరెడ్డి, ఎల్లారెడ్డి, రాజు, చింతల లింగం, ముజీబొద్దీన్, దేవుల, విఠల్ రావు, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు..

**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో హిందూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు. పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయాల వద్ద మహా అన్నదానం



**చట్టం నస్రుల్లాబాద్:** హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో హనుమాన్ మందిర్ పాత ఊరు హనుమాన్ ఆలయంలో హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు అర్చనలు దీప దీప నైవేద్యం సమర్పించి అనంతరం హనుమాన్ ఆలయం ఆవరణలో మాహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు సాయ గౌడ్, గుత్తుల శ్రీనివాస్, మధు స్వామి , హనుమాన్ స్వాములు, గ్రామ పెద్దలు విజయకుమార్ రెడ్డి ,గ్రామ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు, మాజీ ఎంపిటిసి కంది మల్లేష్, నరేష్ పటేల్, కూని సాయ గౌడ్, భాను ప్రకాష్ గౌడ్, అంతపురి సాయ గౌడ్ టికుర్ల సాయిలు, సాకలి సాయిలు, రాఘవ, యువకులు మహిళలు భారీ సంఖ్యలో ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్సీ కవిత

**చట్టం, తూప్రాన్ :** మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూచారం గ్రామానికి విచ్చేసిన కవితకు గ్రామస్తులు మరియు బిఆరెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ తల్లి మాదిరా సవితి తల్లి మీదిరా అంటూ ఎమ్మెల్సి కవిత నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలోని కోదండ రామాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హారతితో పాటు ఎమ్మెల్సీ కవితను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కూచారం గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని గతంలో కెసిఆర్ సీఎంగా ఉన్నపుడు కోదండ రామలయానికి 25 లక్షల విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, స్థానిక బిఆరెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆమేఘా కేఫ్ టి పాయింటు ప్రారంభించిన ఎస్సై కొత్తపల్లి రవి



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఆమేఘా కేఫ్ యజమానులు మార్కా నితీష్, గోడిశాల వంశీ నూతన కేఫ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశపట్నం ఎస్సై కొత్తపెల్లి రవి, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన రుచికరమైన టీ, స్నాక్స్ అందించడమే ఆమేఘా యజమాన్యం లక్షణం అన్నారు. గుడిశాల మాజీ సర్పంచ్ గోడిశాల రాజ కొమురయ్య, గోడిశాల తిరుపతి, వివిధ పార్టీల మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సాధన ఛాంపియన్ జయప్రదం చేయాలి..

**చట్టం, శంషాబాద్:** శంషాబాద్ పట్టణంలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కేంద్రంలో సామాజిక న్యాయ సాధన ఛాంపియన్ జయప్రదం చేయాలని సిఐటియుగా నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ అధ్యక్షత వహిస్తూ ఈనెల 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయసాధన క్యాంపియన్ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న మండలాల నాయకులు ఈ కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జె రుద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన భారత దేశంలోనే ఉన్నదని అన్నారు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం కులం మతం ప్రాంతం లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా అడ్డంగా ముళ్లకంచెల ఉన్నాయి దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి సమాజంలో అన్ని రకాల దోపిడీ అణచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి పెట్టుబడిదారు సమాజానికి ప్రత్యమ్యంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలని లక్ష్యంతో పి ఐ టి యు ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నదని అన్నారు. సామాజిక అణిచివేత వివక్ష దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామిక వర్గ



ఐక్యత కోసం సిఐటియు కృషి చేస్తున్నది అని అన్నారు. సమాజంలో సగభాగముగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది అనేక కేసుల్లో బాధితులపై హత్యలు అత్యాచార ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది అని అన్నారు. మనదేశంలో రోజుకు 86 పైగా అత్యాచారాలు అత్యాచార కేసులు వెలుగులోకి వస్తున్నాయి ప్రతి గంటకు 49 అమానుష ఘటనలు జరుగుతున్నాయి ఈ విధంగా భారతదేశంలో కార్మికులకు గాని మహిళలకు గాని భారతదేశంలో ఉన్న పేదలకు గాని ఎటువంటి రక్షణ లేకుండా మతం పేరుతో ఆగడాలు జరుగుతున్నది రోజు చూస్తూనే ఉన్నాము అందుకని రాజ్యాంగం ప్రకారము జ్యోతిరావు పూలే అంబేద్కర్ ల స్ఫూర్తిని అందరము అర్థం చేసుకొని భారతదేశంలో మత, కుల లింగ ప్రాంత భేదాలకు వ్యతిరేకంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్, శంషాబాద్ మండలం మున్సిపల్ కార్మికులు సూపర్వైజర్లు మున్సిపాలిటీ మండల కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి భాస్కర్ గండిపేట్ మండల కార్యదర్శి ప్రవీణ్, రాజేంద్రనగర్ మండల నాయకులు ఆటో యూనియన్ నాయకులు ఏపూరి పవన్, కుమార్, జయేందర్, నర్సింగ్ రావు, గోపాల్, సంపత్ యాదమ్మ, ఇందిరా, సుజాత, రావేలా, రాములు, నరసింహ, మహిళా నాయకురాలు అనిత, పాల్గొన్నారు.

## డీజే శబ్దానికి మృత్యువాత పడుతున్న కోళ్లు



**చట్టం మొయినాబాద్:** ఓ రిసార్టులో రికార్డు డ్యాన్స్‌లు చేయడానికి పెట్టుకున్న డీజే శబ్దానికి కోళ్లు బెదురుతున్నాయి. ఆ శబ్దాన్ని తట్టుకోలేక కోళ్లు భయపడి ఒక్క చోటకు గుంపుగా చేరి ఒకదాని మీద ఒకటి పడి మృత్యువాత పడుతున్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన రిసార్టు యాజమానిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారని కోళ్ల ఫారం యాజమాని ఆరోపిస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో తన సొంత పొలంలో గడ్డం వెంకట్‌రెడ్డి కోళ్ల ఫారంను ఏర్పాటు చేశాడు. కోళ్ల ఫారం భూమిని ఆనుకుని ఉన్న బ్రీజీ పామ్ వెంచర్‌లో ఒక రిసార్టు ఉంది. రిసార్టులో సెలవు దినాల్లో పార్టీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈవెంట్లు ఏర్పాటు చేసినప్పుడు ఇష్టానుసారంగా డీజే సౌండు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నారు. డీజే శబ్దానికి కోళ్ల ఫారంలో ఉన్న కోళ్లు బెదురుతున్నాయి. శబ్దానికి భయపడుతున్న కోళ్ల ఒకే చోటకు గుమ్ముగూడ ఒక దాని మీద ఒకడి పడి మృత్యువాత పడుతున్నాయి.గత ఏడాది క్రితం రిసార్టులో ఇష్టానుసారంగా ఎక్కువ సౌండ్‌తో డీజే ఏర్పాటు చేయడం వలన 2 కిలోల బరువు కలిగిన 100 కోళ్లు మృత్యువాత పడ్డాయి.అదే విధంగా రెండు నెలల క్రితం డీజే శబ్దానికి చిన్న కోడి పిల్లలు సుమారుగా 300 వరకు చనిపోయాయి. కోళ్లు చనిపోయినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన రిసార్టు యాజమాని, నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రిసార్టు యాజమాని, నిర్వాహకుల తీరు మారడం లేదని కోళ్ల వ్యాపారి ఆగ్రహం వ్యక్తం చేసుక్తన్నారు. రిసార్టు నిర్వాహకులు, యాజమానిపై చర్యలుతీసుకోకపోవడంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో డీజే సౌండ్ ఇష్టానుసారంగా ఏర్పాటు చేశారు. దీంతో కోళ్లు బెదిరి ఒక్క చోటకు గుమిగూడాయి. డీజే శబ్దానికి కోళ్లు ఒక్క చోటకు చేరడంతో తీవ్ర ఆందోళనకు చెందిన కోళ్ల ఫారం వ్యాపారి రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డీజే సౌండ్‌ను ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్న రిసార్టు నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంతో పోలీసులు వెనుకాడుతున్నారని, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కోళ్ల ఫారం యాజమాని వెంకట్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. స్థానిక పోలీసులు చర్యలు తీసుకోకుంటే పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా?

**చట్టం:** గ్రూప్1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి TGPSC పరువునష్టం దావా నోటీసులు ఇవ్వడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గ్రూప్1 అభ్యర్థుల తరఫున అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూనే నియంతృత్వ పాలనను కొనసాగిస్తారా? క్రిమినల్ కేసులు అంటూ బెదిరిస్తారా? అని నిలదీశారు.ఆరోపణలు వస్తే, వాస్తవాలు బయట పెట్టాల్సింది పోయి, నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని, ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భయపడబోరని హెచ్చరించారు. న్యాయపరంగా ఇలాంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. టీజీపీఎస్సీ పరువు నష్టం దావా నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి స్పందించారు. జైల్లో బంధిస్తే జైలు గోడల మీద నా రాజు తరతరాల బూజు అని ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరథి పుట్టిన ఓరుగల్లు నేల పై పుట్టిన బిడ్డనని తెలిపారు. ఇలాంటి నోటీసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అన్యాయాన్ని ఎదిరించడమే నేరమైతే ఆ నేరం మళ్లీ మళ్లీ చేస్తానని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షలో జరిగిన అవకతవలపై ప్రభుత్వాన్ని, టీజీపీఎస్సీని సహేతుకంగా ప్రశ్నించినందుకు తనపై పరువునష్టం దావా వేశారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. ప్రశ్నిస్తే



నే పరువు పోతే మరి, మీవల్ల జరిగిన అవకతవకల వల్ల జీవితాలను కోల్పోతున్న నిరుద్యోగులు ఏం చేయాలని ప్రశ్నించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో ఇదే టీఎస్‌పీఎస్సీపై రోడ్డెక్కి మరీ ఎన్నో విమర్శలు చేశారని గుర్తుచేశారు. మరి అప్పుడెందుకు నోటీసులు ఇవ్వలేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి, నాయకత్వానికి కేసులు కొత్త కాదని, పోరాటం కొత్త కాదని తెలిపారు. ఆ స్ఫూర్తితోనే విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన కొట్లాడతామని పేర్కొన్నారు. మీ ఇజ్జత్ దావాకు ఇగురంగానే త్వరలోనే సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ

▶ **మెరుగైన రవాణా కోసం ప్రభుత్వం కృషి**

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కోట్ పల్లి మండలంలో పర్యటించి పిడబ్ల్యూడి రోడ్డు నుండి బార్వాద్ తాండా, మద్గుల తండా వరకు కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే బి.టి. రోడ్డు పనులకు కు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రజలు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని దర్శించుకున్నారు.



## పురుగుల మందు తాగి ఒకరు మృతి



**చట్టం, బాసర :** బాసర రైల్వే స్టేషన్ సమీపంలో పురుగుల మందు తాగి మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలూకా భాజెగావ్ గ్రామానికి చెందిన గోవింద్ (38) వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గత పది సంవత్సరాల నుండి బైంసాలోని ఓ బట్టల దుకాణంలో భార్యతో కలసి పనిచేస్తున్న గోవింద్.. మనస్థాపానికి గురై ఈ సంఘటనకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. 14 సంవత్సరాల క్రితం పెండ్లి కాగా సంతానం లేకపోవడంతో మనస్థాపానికి గురైన గోవింద్. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం కొరకు మృతదేహాన్ని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాసర ఎస్సై గణేష్ పేర్కొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర




**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శనివారం రోజు హనుమాన్ జయంతి సందర్భంగా మామిడిపల్లి చౌరస్తా వద్ద కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి వీర హనుమాన్ విజయ యాత్రను ఘనంగా ప్రారంభించిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి. బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శోభాయ మానంగా హనుమాన్ మాలదారులు, ఆర్మూర్ చుట్టుపక్కల గ్రామాల, పట్టణ ప్రజలు ఇంటికొకరు అనే నినాదంతో పిలుపునిచ్చిన బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు. దాదాపు ఒక కిలోమీటర్ మేరా పొడవుతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సంవత్సరం హనుమాన్ విగ్రహంతో పాటు పరమశివుడి విగ్రహం అయోధ్య బాల రాముని విగ్రహం ఉత్సవమూర్తులుగా భారీ ఊరేగింపుగా మామిడిపల్లి హనుమాన్ మందిరం నుండి బయలుదేరి మామిడిపల్లి చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, గోల్బంగ్లా, పెద్ద బజార్ మీదుగా జమ్మన్ జెట్టిగల్లి, తిరిగి చోట బజార్ మీదుగా గోల్బంగ్లా శివాజీ చౌక్ వద్ద వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి దయానంద్, జిల్లా ప్రచార ప్రముఖ నిఖిల్, విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు గుండి చరణ్, కార్యదర్శి రవి, బజరంగ్దళ్ ఆర్మూర్ అధ్యక్షుడు కత్తి శీను, అజయ్, ప్రవీణ్, ప్రేమ్, పవన్, అభి, కొంగి రవి, ఆర్మూర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు మందుల బాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, హనుమాన్ మాలదారులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**(చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి) :** చందుర్తి మండల్ నర్సింగాపూర్ గ్రామంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాలుగా మాదిగ,మాదిగ ఉప కులాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణను సాధించినందుకై మాదిగ, మాదిగ ఉపకులాలను సంఘటితం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మరియు అగ్రవర్ణ నిరుపేదలకు సైతం వికలాంగులకు వితంతువులకు ఆరోగ్యశ్రీ సబ్బండవర్ణ కులాలకు సేవ చేస్తూ ఎక్కడ అన్యాయం జరిగినా న్యాయం పక్షాన నిలబడి మాట్లాడిన ఏకైక వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని నాయకులు కొనియాడారు. ఆయన చేసిన మేలులు మరపు రాని వాని ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్యాల రాజయ్య అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బిక్షపతి, ఎమ్మార్పీఎస్ చందుర్తి మండల అధ్యక్షులు తర్రే శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఆవు నూరి ప్రభాకర్, బొడ్డు రాములు, గుండా థామస్, గుంట్రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, చింతకుంట గంగన్న ,చింతకుంట సాగర్, కల్లెడ గంగాధర్ రజిత, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, కానాపురం దేవయ్య ,మల్యాల మహేష్, మల్యాల స్వామి, ఆ రెల్లి దేవరాజ్, ఆ రెల్లి ఆనందం, నేతూరి రవి ,ఆ రెల్లి సాగర్, ఆ రెల్లి దేవరాజ్, దొబ్బల రాజు, నేదురి లచ్చయ్య ,దొబ్బల ఆశయ, ఆరెల్లి ఎల్లయ్య ,మహిళలు ఆరేపల్లి భూమయ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండలంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోనీ హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు యజ్ఞం నిర్వహించరూ. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు యజ్ఞం నిర్వహించి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ మాల ధారణ భక్తులు స్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించిన భాజపా నాయకులు



చట్టం ధర్పల్లి: ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం మండల బిజెపి అధ్యక్షుడు J. మహిపాల్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మండల కేంద్రంలోని మహారాజుల కాలంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. గత పది ఏళ్ల కాలంలో దేశం అభివృద్ధి చెందిన తీరును వారు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## కాషాయం హిందువుల గుండెకాయ



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం నాడు వీర హనుమాన్ విజయోత్సవ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాషాయం హిందువుల గుండెకాయ అన్నారు. ప్రతి హిందూ బంధువు పాల్గొని జై శ్రీరాం, జై హనుమాన్, జై శివాజీ అనే నినాదాలు గల్లీ గల్లీలో మారు మ్రోగాయన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి వ్యక్తి పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**చట్టం రామగుండం :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని లక్ష్మీ నగర్ యూత్ ఆధ్వర్యంలో 50వ డివిజన్ పరిధిలో మజ్జిగ పంపిణీ మరియు పులిహోర పంపిణీ కార్యక్రమం వర్తక వ్యాపార సంఘం కూడలి (లక్ష్మీ నగర్) లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహా లక్ష్మి తిరుపతి, సుధీర్, రాకేష్, శివ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక గైరాజరైన ఉద్యోగులపై కఠిన చర్యలు



**చట్టం మెదక్ ప్రతినిధి :** అనధికారకంగా ఉద్యోగులు విధులకు గైరాజర్ అయితే కఠిన చర్యలు తప్పవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మెదక్ గోల్కొండ వీధి బస్తీ దావకాన విధులకు గైరాజరైన ఉద్యోగులను కలెక్టర్ సస్పెండ్ చేశారు. మెదక్ గోల్కొండ వీధిలో బస్తీ దావకాన ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ పరిశీలన చేయనప్పుడు ఆసుపత్రి తాళం వేసి ఉండటం, చుట్టుపక్కల ప్రజలను ఆస్పత్రి పనితీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్ న విధులకు రాకుండా ఆసుపత్రికి తాళం వేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేశారు. విధులకు హాజరు కాని ఈ ముగ్గురు వైద్య ,సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను క్రమశిక్షణగా నిర్వహించాలని, అప్పుడే తమ వృత్తి ధర్మానికి న్యాయం చేసిన వారు అవుతామని ప్రజలు నమ్మకాన్ని చూరగొంటామని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని వైద్య సిబ్బంది తమ విధి నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ గోల్కొండ వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నేత్ర ధాత తోట రాజయ్య కుటుంబానికి సత్కారం



**చట్టం రామగుండం :** లింగాపూర్ గ్రామానికి చెందిన తోట రాజయ్య మరణించడం జరిగింది.. ఈ సందర్భంగా రాజయ్య కుటుంబం మరొకరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షిస్తూ రాజయ్య కండ్లని సదాశయ ఫౌండేషన్ వారికి అందజేయడం జరిగింది.. వారి మానవతా దృక్పథానికి గ్రామంలో ఫౌండేషన్ వారు వారి కుటుంబానికి అభినందన సభ ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని వారు మాట్లాడుతూ... "అవయవ దానం అనేది అత్యున్నత మానవతా సేవ అన్నారు. ఒక వ్యక్తి మరణానంతరం తన శరీరం మట్టిలో కలిసిపోకుండా ఇతరుల జీవితాలలో వెలుగుని నింపడం కోసం ప్రతీ ఒక్కరూ అవయవ దానం చేయాలన్నారు. తోట రాజయ్య కుటుంబం చూపిన ఈ సాహసం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది" అని తెలిపారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందరూ ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు లింగమూర్తి, లక్ష్మీ నారాయణ మరియు వారి కుటుంబ సభ్యులు తోట భాగ్య కుమారులు తోట సాగర్ నిరోష అన్నతమ్ముళ్ళు తోట రవి, చిన్నయ్య, నల్లపు ప్రభాకర్, తోట చంద్రయ్య, తోట భ్యాగ్యమ్మ, తోట కర్ణ, తోట సతీష్, తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో ఘనంగా మల్ల యోధుల కుస్తీ పోటీలు



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని స్థానిక పురాతన ఆలయమైన జటాశంకర్ ఆలయం వద్ద హనుమాన్ జయంతి శుభ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే మల్లయోధుల కుస్తీ పోటీలు శనివారం చేపట్టగా గ్రామాభివృద్ధి కమిటీ నిర్వహణలో ముధోల్ ఎస్సై సంజు కుమార్ భారీ బందోబస్తు చేపట్టగా మహారాష్ట్ర పరిసర ప్రాంతాల నుండి మల్లయోధులు భారీ సంఖ్యలో వచ్చి కుస్తీ పోటీలు నిర్వహిస్తుండగా చూడటానికి భక్తులు కనువిందుగా చేశారు. ఈ నేపథ్యంలో మొదటి బహుమతి మహారాష్ట్ర వాసిం ప్రాంతానికి చెందిన సంభాజీ అని మల్ల యోధుడు మొదటి స్థానంలో నిలిచి ఐదువేల బహుమతి నగదు పారితోషికం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అందజేశారు రెండో బహుమతిగా 3000 నగదు పారితోషకం శశి అందుకొనగా వీరిని భాజ భజంత్రీల మధ్య డప్పుల చెప్పులు మధ్య ఆలయం నుండి గ్రామం వరకు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఉదయం నుండి సాయంత్రం ఏడు గంటల వరకు మల్ల యుదుల కుస్తీ పోటీలు హోరాహోరి పోరిలో కొనసాగించగా ప్రత్యేక పోలీసు బలగాలతో పాటు ఎటువంటి అవంతినే సంఘటనలు జరగకుండా భారీ బందువస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ పి డి సి కమిటీ అధ్యక్షులు విట్టల్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోలా రమేష్, దశరథ్, ప్రసాద్, సుభాష్, రమేష్, పోతన్న, గ్రామస్తులు మల్లయోధుల కుస్తీ పోటీలు చూడటానికి వచ్చినటువంటి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనగా వారందరికీ భోజన, నీటి సౌకర్యాన్ని కమిటీ సభ్యులు కల్పించారు. దీనితో అంగరంగ వైభవంగా కృషి పోటీలు జరిగాయి.

## అగ్రహారం లో ఆంజనేయస్వామి దర్శించుకున్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**(చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి):** వేములవాడ రూరల్ మండల్ ఎదురుగట్ల గ్రామం నందు రంగ రంగ వైభోగంగా కళ్యాణ మహోత్సవం మరియు ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మరియు ఇట్లాంటి పండగలు ఎన్నో జరుపుకోవాలని గతంలో ఈ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని ప్రజల్లోకి వెళ్లానని ఆయన గుర్తు చేశారు. మరియు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రార్థిస్తూ మరియు ఆయన వెంట సంఘ స్వామి టెంపుల్ చైర్మన్ సంపేట గంగరాజు వైస్ చైర్మన్ నరేడ్ల రాఘవరెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ లహరి దంపతులు మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు చెప్పాలా కొమురయ్య వేములవాడ రూరల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకుల భరణం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మెన్ రోం డి రాజు రూరల్ మండల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేదురి రమేష్ రోమాల ప్రవీణ్ శ్యామ తిరుపతిరెడ్డి రూరల్ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ చిలుక ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ శ్యామల గోవర్ధన్ రెడ్డి పొన్నం మల్లేశం మరియు డీలర్ కొమ్ము రవి మరియు ఎదురుగట్ల గ్రామ ప్రజలు చెక్కపల్లి గ్రామ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు రాజకీయ నాయకులు మరియు వంట భోజనాలు ఏర్పాట్లు చేసిన ఆలయ ఆలయ కమిటీ వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్సై మారుతి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి..

- **జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..**



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లాలో ఆయన రెండు పోలీస్ సర్కిల్ ఎల్లారెడ్డి, తాడవాయి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి అన్నారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సిఐ, యస్ఐలు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు పిర్యాదుదారులతో ప్రవర్తించవలసిన తీరును సిబ్బందితో మాట్లాడి వివరించారు. బాధితుల పట్ల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ, అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. ఎల్లారెడ్డి లో హనుమాన్ జయంతి ర్యాలీ ఉండడముతో ర్యాలీ నిర్వహించు రూట్ గురించి తెలుసుకొని తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ సి సి కేమెరాలను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తం లో కేమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ , సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, తాడ్వాయి ఎఎస్సై కొండల్ రెడ్డి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కబ్జాలకు గురవుతున్న చెరువులు కుంటలను కాపాడాలి

- **మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో మార్కెట్ నిర్మించాలి**
- **100% రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ చేయాలి**
- **మత్స్య పరిశ్రమ అభివృద్ధికి 5 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్**



**చట్టం న్యూస్ గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో చేపల మార్కెట్లో మండల స్థాయి మత్స్యకారులులాతో స్థానిక ముఖ్య సొసైటీ అధ్యక్షులు బి. మధుసూదన్ అధ్యక్షతన మత్స్యకారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ బాలకృష్ణ మాట్లాడుతూ గాంధారిలో గుడికుంట చెరువు గట్టున చేపల అమ్ముకుంటున్న మత్స్యకారులకు శాశ్వత ఉపాధి కల్పించడానికి 20 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వం నిధులతో శాశ్వత చేపల మార్కెట్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ తెలంగాణ ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా 202526 సంవత్సరానికి గాను జలావనరులలో చెరువులు కుంటల్లో 100% రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపు స్పష్టంగా ప్రకటించకపోవడాన్ని తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఈ ఏడాది బడ్జెట్ ను సవరించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రాజకీయ నాయకుల నుండి చెరువుల కుంటలను కబ్జాలు కాలుష్యం నుంచి రక్షించాలని మే 15వ జాతీయ డిమాండ్ డే సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి ఇంద్ర పార్క్ వద్ద మత్స్యకారులతో మహాధర్నా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గాంధారి మత్స్య సొసైటీ సీనియర్ నాయకులు రఘుపతి దుర్గయ్య, రఘుపతి సంగయ్య, రఘుపతి పెంటయ్య, రఘుపతి రాఘవయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు మోతె సత్యనారాయణ, మోతె నాయకయ్య, రఘుపతి భారతి, మోతే లావణ్య, భాగ్య లక్ష్మి శివరాణి, రత్నవ్వ తదితరులు మత్స్యకారులు పాల్గొన్నారు.

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం/ పరకాల :** గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని శాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామని ,కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర.. నయా ట్రెండ్ మొదలైందిగా..! ఇంతకీ అదేంటో తెలుసా?



**చట్టం:** అమెరికాచైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు.దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే..పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. బాంబే బులియన్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (SIP) ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీవల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టుబడుల్లో ఒకటైన గోల్డ్ ఈటీఎఫ్ ద్వారా పెట్టుబడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## నిర్మాణ రంగంలో ఉపాది కి ఊతం...

- **సిద్దిపేట లో వృత్తి నైపుణ్య కేంద్రం..**
- **రూ .10 కోట్ల తో న్యాక్ భవనం నిర్మాణం...**
- **న్యాక్ భవనాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ...**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** నిర్మాణ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి చూపే ఉమ్మడి మెదక్ జిల్లా వాసులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తీపి కబురు చెప్పారు. సిద్దిపేట కరీంనగర్ రోడ్డు లో అత్యద్భుతంగా నిర్మాణం అవుతున్న ప్రారంబానికి సిద్ధంగా ఉన్న న్యాక్ భవనాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం రోజున సందర్శించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఉమ్మడి మెదక్ జిల్లా నిర్మాణ రంగ నిరుద్యోగులకు వృత్తి నైపుణ్యం కోసం హైదరాబాదులో ఉన్న న్యాక్ నిర్మాణ రంగంలో మెళుకువలు జాతీయ శిక్షణా కేంద్రం అనుబంధంగా జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో ఇప్పటికే న్యాక్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే అన్నారు.. నిర్మాణ రంగంలో అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా ఇందు కోసం యువత శిక్షణ కోసం హైదరాబాదులోని హైటెక్ సిటీలో ఉన్న న్యాక్ వరకూ వెళ్ళకుండా సిద్దిపేటలోనే ఏర్పాటు కావాలని, శిక్షణ కేంద్రం ఏర్పాటు పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఇందుకు అవసరమైన వృత్తి నైపుణ్య కేంద్ర నిర్మాణం కోసం గత ప్రభుత్వం లో రూ.10 కోట్లు నిధులు మంజూరు చేశామని అన్నారు.. జి ప్లస్ టు గా నిర్మాణం జరిగింది.. గ్రౌండ్ ఫ్లోర్ లో హాల్, ఫస్ట్ ఫ్లోర్ లో డైనింగ్ హాల్, టాయిలెట్స్ , రెండవ అంతస్థులో క్లాస్ రూమ్స్, శిక్షణార్థుల కు వసతి గృహం ఏర్పాటు అద్భుతంగా చేసుకున్నామన్నారు.. రాష్ట్రంలోనే మోడల్ గా సిద్దిపేట న్యాక్ భవనం ఏర్పాటు అయిందన్నారు.. నెలకఖారులో న్యాక్ భవనం అందుబాటులోకి తేవాలన్నారు.. న్యాక్ భవనం అందుబాటులోకి వస్తే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్‌న్యాక్ సెంటరులో లార్సన్ అండ్ టూబ్రో ఎల్ అండ్ టీ సంస్థ ప్రతియేటా 300 మంది నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.. మే నెలలో శిక్షణ తరగతులు ప్రారంభం కావాలని చెప్పారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను కాంట్రాక్టర్స్ ని ఆదేశించారు.

## ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



**చట్టం /పరకాల :** ఆది హిందువు పరాక్రమాలకు గుర్తింపు కలిగిన హనుమంతుని జన్మదినం పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పరకాల నగర శాఖ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. తన జీవితం మొత్తం రాముని సేవకై అంకితం చేసిన రామ భక్తుడు తల్లి సీతమ్మ జాడను కనుగొనుటలో అహర్నిశలు పనిచేసిన హనుమంతుని శోభాయాత్ర నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ నగర శాఖ అధ్యక్షుడు పల్నాటి సతీష్ మాట్లాడుతూ హనుమంతుని జయంతి సందర్భంగా మొత్తం హిందూ సమాజం కూడా తమ కుటుంబ సభ్యులందరికీ హనుమాన్ చాలీసా పాటించాలని కోరడం జరిగింది. నిత్యం దైవ స్మరణ చేయాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఈ దేశానికి ధర్మానికి ఎల్లవేళలా ఉండాలని యావత్తు హిందూ సమాజం దేశం పట్ల ధర్మం పట్ల జాగురతతో ఉండాలని కోరడం జరిగినది. హిందూ సమాజం పట్ల దేశం పట్ల ధర్మం పట్ల జరుగుతున్న దాడులను అరికట్టడంలో వజ్ర సంకల్పంతో యువత మరింత సన్నద్ధం అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణంలోని అన్ని బస్తీలు గ్రామాల నుండి భక్త హిందూ యువకులు, హనుమంతుని మాలాధారణ చేసిన స్వాములు మాజీ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బజరంగ్ దళ్ విభాగం ఇతర పట్టణ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గంగ్ర శ్రీనివాస్ రెడ్డి, బజరంగ్ దళ్ నాయకులు నాగారం రమేష్, అఖిల్, పెండ్యాల కుమార్, డాక్టర్ రజనీకాంత్, జయంత్ లాల్, పూర్ణాచారి, పురుషోత్తం, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**చట్టం/హనుమకొండ :** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి సభ గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీటీ చైర్మెన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మెన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాలాంకరణ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు,అంబేద్కర్ వాధులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు, కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత,అనిల్ తదితరులు పాల్గోన్నారు.

## అనాధలకు ఆహార ప్యాకెట్లు అందజేత



**చట్టం/ పరకాల :** నిరంతరం పేద ప్రజల పట్ల మానవత దృక్పథంతో స్పందించే సామాజిక సేవకుడు అమ్మ అశోక్ పరకాల పట్టణ ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతున్న ముగ్గురికి ఆహార పొట్లాలు అందించి తన సేవా గుణాన్ని మరోమారు చాటుకున్నారు.

# రైతులకు 14 వేల కోట్లు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం రాజ్ గోపాల్ పేట్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల, వడ గండ్ల వర్షాలకు నష్ట పోయిన పంట పొలాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...వడ గండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. నంగునూరు మండల్ రాజగోపాల్ పేట్ గ్రామంలో వడగండ్ల వాన వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది. ఒక రైతు రాగుల బాలయ్య వారి సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉంది. రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ కాలేదు రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం రైతు బంధు 15000 ఇస్తాం, 2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. ఆనాడు కేసీఆర్ గారు ఉన్నప్పుడు అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నెంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. 9,000 కోట్ల రూపాయలు రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా 5000 కోట్లు రైతుబంధు కోతపెట్టారు. వానకాలం 9000 కోట్లు ఈ యాసంగి 5వేల కోట్లు మొత్తం 14 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఆపలేదు కేసీఆర్. పంట బీమాకు సంబంధించి బడ్జెట్లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి 6,000 ఉంటే కేసీఆర్ పదివేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. ఈ 1350 ఎకరాలకు పంట నష్టం ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని వారి తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు గుర్తించాము. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10000 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ఉండంగా అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటులో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మాలదరణ విరమణ చేసిన హనుమాన్ స్వాముల దీక్షపరులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం వీరన్న గుట్ట, సాటాపూర్, రెంజల్, నీలా, తాడ్ బిలోలి గ్రామాలలో హనుమాన్ స్వాములు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష పరులు ఒక్క పూట బిక్ష తొ కఠినంగా నియమ, నిష్ఠలతో 41, 21, 11 రోజులు దీక్షలో నిమగ్నమై పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా దీక్షాపరులు స్వామివారిని గ్రామాలలో ప్రజలు పాడిపంటలతొ, ఆయురారోగ్యాలు, సుఖ సంపదలతో, కలిగి ఉండాలని స్వామివారికి పూజలు చేశారు . హనుమాన్ జయంతి పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ మందిరం లో భక్తులు మొక్కులతో కిటకిటలాడింది. మాలధారణ స్వాములకు మహిళ మూర్తులు మంగళ హారతులతో వీడ్కోలు సమ్మేళనం చేపట్టి శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే నినాదంతో వాడవాడలకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీలు, దేవాదాయ కమిటీలు , హనుమాన్ స్వాములు, నీల యోగేష్, మంగళ్ నారాయణ, కృష్ణ, సాటాపూర్, కంఠం గంగారం, ప్రేమ్ కుమార్,బైండ్ల నాగేష్, అంకం సంతోష్, రెంజల్ రంజిత్, ఇర్ల రాజు, వీరన్న గుట్ట ఆంజనేయులు, తాడ్ బిలోలి గోసుల శ్రీనివాస్ యాదవ్, మంగలి నరసయ్య, గుజ్జుల సాయి రెడ్డి, యోగేష్ పటేల్, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళామూర్తులు , తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగుండవెళ్ళ గ్రామంలో మహిళా సమావేశం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలోని చిన్నగుండవెళ్ళి గ్రామం లో మహిళల సమక్షంలో హాజరైన అడ్వకేట్ లింగం గౌడ్, పి ఎల్ వి, సిహెచ్ కవిత . పి ఎల్ వి,కవిత మహిళల అవగాహన గురించి మాట్లాడుతూ చిన్న గుండవెల్లి గ్రామంలో ఉన్న మహిళ మనలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఉపాధి హామీలు మహిళల కోసం ఏర్పాటు చేసిన అన్ని స్కీములు వినియోగించుకోగలరు. మహిళల హక్కులను వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ కూలీల ఉపాధిలు, మరియు వ్యవసాయ దారులలకు ఉండే బాధ్యతలు, వారికి పంటల గురించి అవగాహన చెప్పడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా జీవితంలో ముందుకు వెళ్లాలి.. గ్రామంలో ఉండే ప్రజలందరూ హక్కుల సాధనకై కలిసికట్టుగా నడుము బిగించి ప్రభుత్వం చేపట్టిన అన్ని స్కీములు వినియోగించుకోగలరు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



**చట్టం /పరకాల :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెల్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బీపీ షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకవర్గం మాట్లాడుతూ లాదెల్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బీపీ షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 56 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. జె.కిషన్ రావు, డా. మహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లేపల్లి శివకుమార్, ఏ గంగాధర్, టి సురేష్, శ్రీకాంత్, నరసింహ చారి, పోశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ త్రింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**చట్టం రామగుండం :** పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని జనగామ మండలంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ త్రింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం పురస్కరించుకుని పర్వదినాన శ్రీ త్రింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన కుటుంబ సభ్యులతో సహా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. అంతేగాక, నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



**చట్టం, తూప్రాన్ :** తూప్రాన్ మండలం నర్సంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గిరిజన రైతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుల ఫిర్యాదు మేరకు తూప్రాన్ ఎస్.ఐ శివానందం వివరాల ప్రకారం మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయి పల్లి తాండాకు చెందిన కాట్రోత్ గోపాల్ నాయక్ (55) తన టీవీ ఎస్ ఎక్సెల్ పై వివాహ వేడుకకు వెళ్లి వస్తుండగా నర్సంపల్లి వద్ద లారీ వెనుక నుండి ఢీకొని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. మృతుడు కాట్రోత్ గోపాల్ నాయక్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వాడని కుటింబికులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి మంజూరు!



**చట్టం:** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎట్టకేలకు పోలీసుల అనుమతి లభించింది. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రజతోత్సవ సభకు శనివారం నాడు వరంగల్ జిల్లా పోలీసులు అనుమతినిచ్చారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీశ్ కుమార్‌లు పోలీసుల నుంచి అనుమతి పత్రాలను అందుకున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ సభలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో, కోర్టుల ద్వారా అనుమతులు పొందడం జరిగింది. ఆ అనుభవం దృష్ట్యా, రజతోత్సవ సభ అనుమతుల కోసం బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఈరోజు పోలీసులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో, హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ పార్టీ ఉపసంహరించుకోనుంది.

## బీఆర్ఎస్ రజోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలి



**మక్తల్ :** బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జరుపుకుంటున్న రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్ జిల్లాలో విజయోత్సవ బహిరంగ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిన వలస పాలకుల మోసాలను ఎండగట్టేందుకు నాడు టీఆర్ఎస్ ఆవిర్భవించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని చేపట్టిన ఘనత కేసీఆర్‌కు ఉందన్నారు. కేసీఆర్ (KCR ) ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు అందాయని వెల్లడించారు. రైతుబంధు, కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, రైతన్నకు 24 గంటల ఉచిత విద్యుత్ , సాగుకు పుష్కలంగా నీరు అందించి తెలంగాణను పచ్చని తెలంగాణగా మార్చారని పేర్కొన్నారు.

## నేడు హనుమాన్ విజయయాత్ర



**భువనగిరి టౌన్:** విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఇందుకు పట్టణంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణాన్ని కాషాయ జెండాలు, తోరణాలతో అలంకరించారు. స్థానిక హెచ్‌బీ కాలనీ ఎదురుగా ఉన్న గురు నిలయంలో ని పెరమాళ్ల హనుమాన్ ఆలయంలో పూజలు చేశాక, ప్రారంభమయ్యే విజయ యా త్ర పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి జగదేవ్‌పూర్ రోడ్డులోని అంజనాద్రి ఆలయం లో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. దేవాలయాలు, పలు సంఘాల ఆధ్వర్యం లో శోభాయాత్రకు స్వాగతం పలికి మజ్జిగ, నీళ్లు, పులిహోర ప్యాకెట్లు అందజేయనున్నా రు. ఇందుకోసం పలు ప్రాంతాల్లో స్వాగత ప్లెక్సీలు, వేదికలు ఏర్పాటుచేశారు. హిందువులందరూ యాత్రలో పాల్గొనాలని కోరారు. కాగా శోభాయాత్రను పురస్కరించుకొని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు. భక్తిభావంతో ర్యాలీ నిర్వహించాలని, ఇతరులను కించపరిచే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. అలాగే రోజంతా మద్యం, కల్లు దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## స్వచ్ఛత ఏదీ?



**చట్టం, పాలమూరు:** పాలమూరులో స్వచ్ఛతకు బీటలు వారుతున్నాయి. పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా మునిసిపల్ సిబ్బంది ప్రజల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ఊరి బయటకు తరలిస్తున్నారు. మైకులు, ఇతర ప్రచార సాధనాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు తిరుమల దేవునిగుట్ట (టీడీ గుట్ట) వార్డులో జనావాసాల మధ్యనే ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలు నెలకొల్పడం ఇబ్బందిగా మారింది. అక్కడ గుట్టలు, గుట్టలుగా పోగైన చెత్త రోగాలకు కారణమవుతోందని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ పాలమూరు అనే నినాదాలతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి ఎమ్మెల్యే, కౌన్సిల్, మునిసిపల్ అధికారులు నిత్యం కృషి చేస్తున్నారు. అయినప్పటికీ టీడీగుట్ట రైల్వేగేట్ నుంచి రెండు సడాకుల (కోయిలకొండ ఎక్స్‌రోడ్డు) వరకు రోడ్డు వెంబడి వ్యాపారులు ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలను విచ్చలవిడిగా ప్రారంభించారు. వీరికి మునిసిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. రైల్వేగేట్‌కు పక్కనే జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉన్నప్పటికీ చెత్తను కుప్పలుగా పోస్తున్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం పాడవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరికి దూరంగా చెత్త, పాత ఇనుప సామగ్రి కొనుగోలు కేంద్రాలు ఉండాలి. కానీ కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు వ్యాపారుల నుంచి మామూళ్లు తీసుకుని వారిని పట్టించుకోవడం లేదు. కాలనీ యువకులు మాత్రం మునిసిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. చెత్తను వేరు చేయగా మిగిలిన వాటిని కాల్చే సమయంలో భరించలేని దుర్వాసన వస్తోంది. దీంతో క్యాన్సర్, టీబీ, ఇతర రోగాలు వస్తాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన చెత్తకేంద్రాలను ఊరి చివరకు తరలించాలని కోరుతున్నారు. ఈ మధ్య అటునుంచి వెళ్తున్న కలెక్టర్ ప్లాస్టిక్ సేకరణ కేంద్రాన్ని చూసి ఇదేమిటని ప్రశ్నించారు. అయినప్పటికీ అక్కడి నుంచి కదలటం లేదని కాలనీవాసులు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కడియం అక్రమాలకు 'దేవునూరే' సాక్ష్యం



**చట్టం, స్టేషన్‌ఘన్‌పూర్/:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి అక్రమాలకు దేవునూరు భూములే సాక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం ఆయన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్ మండలం లింగంపల్లిలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు నియోజకవర్గం నుంచి 30 వేలకు పైగా జనాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అటవీ, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఎలాంటి హక్కు లేకున్నా రూ.10వేల కోట్లకు 400 ఎకరాల భూములను కుదవపెట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఆయన కంటే నేనేం తక్కవ కాదంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు అటవీ భూములను కబ్జా చేస్తున్నాడని విమర్శించారు.

## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమం



**చట్టం / పరకాల :** బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో అనే కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు,డాక్టర్ సిరంగి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలోని అతి పెద్ద పార్టీగా ఏర్పడిందని బిజెపి సంస్థాపన దినోత్సవంలో భాగంగా గావ్ చలో అనే కార్యక్రమాన్ని బిజెపి కార్యక్రమాలు ప్రజలందరి దగ్గరికి వెళ్లేందుకు పార్టీ ఆదేశించిందని ఆ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో, పట్టణంలో కుల సంఘ నాయకుల దగ్గరికి వెళ్లి ప్రజలను కలవడం వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 13వ తారీకు నుండి 26 వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పరకాల పట్టణంలోని బిజెపి సీనియర్ నాయకులను, కర సేవకులను, కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి సన్మానించారు కుల పెద్దలను కలిసి భారతీయ జనతా పార్టీ 10 సంవత్సరాల పాలన గురించి అడిగి తెలుసుకున్నారు 43 బూత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పీ జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు మేకల రాజవీరు, మార్త బిక్షపతి, తిరుపతిరెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం, వెనిశెట్టి శారద, మిడిదొడ్డి నరేష్, దంచనాల సత్యనారాయణ, ఆర్ పి సంగీత, కూతురు రాజు, కనుగుల గోపీనాథ్, ఆకుల శ్రీధర్, సారంగం ,నరేష్, ధామ సతీష్, సాదా మధుకర్ పల్లెవేన భద్రయ్య, హేమంతు, వీరేష్ చిద్రిక అశోక్ దారుణ సునీల్ గాజుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవలను మెచ్చిన శ్రీ రాముడు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** హనుమాన్ విజయోత్సవం సందర్భంగా సిద్దిపేటలో రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగే హనుమాన్ మాలధారణ స్వాముల బిక్షా కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయం లో ఏర్పాటు చేసిన పల్లకి సేవలో హనుమాన్ స్వాము లతో కలసి పాల్గొన్నారు.. అనంతరం ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆంజనేయ స్వామి సీతా దేవిని శ్రీరామచంద్ర స్వామి కి అప్పగించిన సందర్భంగా హనుమాన్ సేవలు అమోఘమని శ్రీ రాముడు ఆంజనేయున్ని మేచ్చుకొని సన్మానం చేసిన రోజు హనుమాన్ విజయోత్సవం అని అన్నారు.. హనుమాన్ సర్వ జగత్ రక్షకుడన్నారు.. హనుమాన్ స్వామి అనుగ్రహంతో అన్నింటా శుభం కలగాలని కోరుకున్నారు.. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారణ స్వాములతో కలసి బిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాల మరో జలియన్వాలాబాగ్



**చట్టం / పరకాల :** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జలియన్వాలా బాగ్ సంఘటనను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఆ సంఘటనను కనులకు కట్టినట్లుగా విద్యార్థుల ద్వారా నాటకీకరణ చేయించడం విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రజలను ఆకట్టుకున్నది. జలియన్వాలా బాగ్ ప్రదేశంలో మరణించిన భారతీయుల స్తూపానికి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ నివాళులర్పించారు.అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13 న భారత నేల రక్తంతో తడిసిన రోజు అని, దుర్మార్గపు చట్టాన్ని వ్యతిరేకించినందుకు బ్రిటీష్ వారు ఆడిన రక్తపు క్రీడ అని, బ్రిటీషు ప్రభుత్వం ఆమోదించిన "రౌలత్ చట్టం" ప్రకారం పోలీసులు ప్రజలను అనుమానితుల పేరుతో ఎటువంటి విచారణ లేకుండా, రెండు సంవత్సరాలపాటు నిర్బంధించవచ్చఅని, ఈ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సైపుద్దిన్ క్లిచ్, సత్యపాల్ సింగ్లను ప్రభుత్వం అరెస్ట్ చేసింది. వీరి అరెస్ట్ కు వ్యతిరేకంగా ప్రజలు అమృత్సర్ లోని జలియన్ వాలాబాగ్ లో సమావేశం అయ్యారు అని ఈ సమావేశంలో హన్స్ రాజ్ అనేవ్యక్తి ప్రసంగిస్తున్నప్పుడు, అప్పటి సైనిక అధికారి జనరల్ డయ్యర్ ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే, నిరాయుధులైన ప్రజలపై 1650 రౌండ్ల కాల్పులు పది నిమిషాల పాటు,379 మరణాలు, రెండువేల మందిని గాయపరిచారు,అనేక మంది ప్రజలు ప్రాణాలు కాపాడుకొనుటకు అక్కడి బావిలో దూకారనీ,తుటాలు తగలి చాలామంది చనిపోయారు అని అన్నారు.ఈ సంఘటనలో వందలమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనయే భారతదేశ చరిత్రలో జలియన్ వాలాబాగ్ దురాగతంగా నిలిచిపోయిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల సత్యపాల్, ఐ ఈ ఆర్ టి రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పోచారం



**చట్టం మోస్రా వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని హనుమాన్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రం లోని పెద్ద హనుమాన్ మందిరం,పాత బాన్సువాడ, దేశాయిపేట గ్రామంలోని హనుమాన్ మందిరాల లో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వర్ని మండల పరిధి లోని బెల్యా నాయక్ తండాలో శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, బంజారా రాష్ట్ర నాయకులు బధ్యానాయక్, మాజీ జెడ్పిటిసి హరిదాస్, బాన్సువాడ ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 17న పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ ప్రవచనం




**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ లో ఈనెల 17న సాయంత్రం 5 గంటకు పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ మల్లయ్య గిరి&దెగల్ మాడి ఆశ్రమ పిఠాధిపతి చే ప్రవచన కార్యక్రమం గ్రామ విఠలేశ్వర మందిరం వద్ద నిర్వహిస్తున్నట్టు కార్యనిర్వాహకులు బాలాజీ పటేల్, రెడ్డి సాయిలు, రెడ్డి కృష్ణ, సదేవ్, అంజన్న, సిద్దుల కిషన్, వెంకట్ రెడ్డి, నర్సింలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మహారాజ్ చెప్పే మంచి మాటలు విని వచ్చి జన్మ తారీంప చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పక్కన ఉన్న మండల, గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రవచన కార్యక్రమన్ని విజయవంతం చేయాగలరని అని అన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదాన వితరణ కార్యక్రమం కూడా ఉంటుందని అన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## హనుమాన్ శోభయాత్రలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్




**చట్టం నేరడిగొండ :** హనుమాన్ జయంతి సందర్భంగా నెరడిగొండ శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన హనుమాన్ శోభయాత్రలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు సాబ్లే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీ ని ప్రారదోలే సమయం ఆసన్నమైంది



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** శనివారం రోజున రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏఐసీసీ టీపీసీసీ పిలిపు మేరకు సిద్దిపేట నియోజకవర్గంలో పలు మండలాలలో జై బాపు, జైభీమ్, జై సంవిధన్ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతున్నది నంగునూర్ మండలం అక్కనపల్లి, కోదండ రాజపల్లి సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి చిన్న కోడూరు మండలం రామంచ, చంద్లపూర్ గ్రామాలలో రాజ్యాంగం పరిరక్షణ యాత్ర కొన సాగుతున్నది ఈ యాత్ర ల లో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజాల హరికృష్ణ పాల్గొని రాజ్యాంగ అవశ్యకతను తెలియ చేస్తూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను వివరిస్తూ గాంధీజీ సిద్ధాంతాల ను తెలియ పరుస్తూ రాజ్యాంగం ను రాజ్యాంగం రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేసిన బీజేపీ పార్టీ ని ప్రారద్రోలే సమయం ఆసన్న మయిందని జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ ద్వారా ప్రజలలో చైతన్యం పెరిగిందని పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో ప్రతి రోజు పాల్గొంటున్నారన్నారు, ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింద న్నారు, ఈ కార్యక్రమంలో నంగునూర్ మండలం అధ్యక్షులు తప్పట శంకర్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, రాజబాహదూర్ రెడ్డి, ఇమ్రాన్, రాజేశ్వర్ రావు, కర్ణాకర్ రెడ్డి, కొండం రాజపల్లి అధ్యక్షులు శ్రీకాంత్, కరెడ్ల వెంకట్ రెడ్డి,సిద్దిపేట అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,దాస అంజన్న, మార్కసతీష్, చిన్నకోడూరు మండలం అధ్యక్షులు మీసం మహేందర్, షాబుద్దీన్, యూత్ కార్యదర్శి ఏరాబోలు రాజి రెడ్డి, కిసాన్ సెల్ నాయకులు జనార్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సత్యనారాయణ, కవిత, యూత్ నాయకులు ప్రతాప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే....



**చట్టం బిచ్కుంద:** జుక్కల్ నియోజకవర్గం హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నాడు పవిత్రమైన ఆలయం మద్నూర్ మండలంలోని సలాబత్ పూర్(మీర్జాపూర్ )హనుమాన్ మందిర్ ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శనం తీసుకున్న గౌరవ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే గారు మరియు మండల బిఆర్ఎస్ నాయకులు తదనంతరం మహ అన్నప్రసన్న కార్యక్రమం లో పాల్గొని భక్తుల కి వడ్డించడం జరిగింది.

## శోభాయమానంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**చట్టం, తూప్రాన్ :** హనుమాన్ జయంతిని పుర స్కరించుకొని మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు కట్ట వీరాంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. గత 40 సంవత్సరాలుగా ఈ ఆలయం హనుమాన్ మాలాధారణ, విరమణ క్షేత్రంగా విరాజిల్లుతుంది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు హనుమాన్ జయంతితో ముగుస్తాయి. చివరి రోజు స్వామివారికి నిర్వహించే మన్యసూక్తాభిషేకం, లక్ష పుష్పార్చన, సత్యనారాయణ స్వామి వ్రతాలలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను కార్యనిర్వాకుడు, ఆలయ పూజారి సలాక ఆత్రేయ శర్మ మీడియాకు వెల్లడించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సలాక కృష్ణమూర్తి శర్మ, నాయకులు నారాయణ గుప్తా, ఆంజనేయులు గౌడ్, చక్రవర్తి, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## చల్లా కానుకలు అందజేసిన కార్పొరేటర్..



**చట్టం / పరకాల :** వరంగల్ మహానగర పాలకసంస్థ 15వ డివిజన్ పరిధిలోని పోతరాజుపల్లి మరియు 16వ డివిజన్ ధర్మారం,కీర్తినగర్ లలోని పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను స్థానిక కార్పొరేటర్ సుంకరి. మనీషా శివకుమార్ ఆశీర్వదించి చల్లా కానుకలు అందజేశారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం తీరని లోటు



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** సమాజంలో పర్యావరణ వ్యక్తిగా ఉండి... పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య మరణం యావత్తు పర్యావరణ ఉద్యమానికి లోటు అని తెలంగాణ సామాజిక రచయిత ల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు వారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసారు కోటి మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు తో దేశ వ్యాప్తముగా గుర్తింపు పొందారని అన్నారు వారి కృషి స్ఫూర్తిదాయకం అని నేటి తరానికి రామయ్య ఆదర్శ ప్రాయుడు అన్నారు ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వనజీవి రామయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము అని సతీష్ రెడ్డి అన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే...



**చట్టం జుక్కల్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాడు జుక్కల్ మండలంలోని పెద్ద గుల్ల మరియు పెద్ద ఏడిగి గ్రామాల్లో దత్తాత్రేయ మందిరం మరియు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు.. పెద్ద గుల్ల గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికై బోరు వేయించి నేడు ప్రారంభించడం జరిగింది.. శ్రీ హనుమాన్ మందిరం మంగళ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, సొసైటీ చైర్మన్ శివానంద్, రమేష్ దేశాయ్ ,గంగు నాయక్, దిలీప్ పటేల్, తదితరులు పాల్గొన్నారు

# వన జీవిగా చరిత్ర సృష్టించిన పద్మశ్రీ రామయ్య



పర్యావరణ ఉద్యమ కారుడిగా చెట్లే ప్రాణం గా జీవించి వన జీవిగా, ప్రకృతి ప్రేమికుడిగా, చెట్ల మనిషిగా, కోటి మొక్కలు నాటిన వ్యక్తిగా, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న వనజీవి రామయ్య మరణంయావత్తు వన ప్రేమికులకు తీరని లోటు తన జీవితాన్ని మొత్తం తన భార్యతో కలిసి విత్తనాలు నాటడం, మొక్కలు పెంచడం, కుటుంబసభ్యులను, ఇతర చుట్టుపక్కల వారిని భాగస్వాములను చేసి వృక్ష ప్రపంచాన్ని తయారుచేయడమే లక్ష్యంగా పనిచేశారు. 2017లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. పచ్చదనం కోసం మాత్రమే కాదు, సామాజిక చైతన్యం కోసం కూడా రామయ్య నిరంతర కృషి చేశారు. ఆయన సైకిల్‌పైనే 'వృక్ష రక్ష అభియాన్' అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల ప్రేమను విశ్వానికి తెలిజేశారు. రామయ్య ప్రస్థానం ఒంటరిగా మొదలైంది. చేతిలో సంచి, మాసిన పంచె, తలచుట్టూ చెట్లే ప్రాధాన్యం చెప్పే కవచం.. ఎవరెంత హేళన చేసినా వనంతోనే జనం అని గట్టిగా నమ్మారు. తనకు నచ్చిన దారిలోనే వెళ్లారు. తాను నడిచిన, దారెంటా లెక్కలేనన్ని మొక్కలు నాటారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, నాటిన వాటికి నీళ్లు పోయటం ఇదే ఆయన దినచర్య. వన పోషణ కోసం చివరకు కుటుంబం, పిలల పోషణనూ పక్కనబెటారు. పొలంలో పైరు ఎదిగేందుకు ఎరువులు తెమ్మని డబ్బులిస్తే మొక్కల కోసం ఖర్చు చేశారు. చివరకు జీవన యానంలో సొంత భూమిని అమ్ముకున్నారు. స్వచ్ఛమైన గాలి, కాయ గింజలు, చివరకు నెలకొరిగాక వంటచెరుకు అందించే చెట్టును బతికేట్టు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మొక్కల ప్రేమికుడు, నిత్యకృషీవలుడైన డాక్టర్ రామయ్య దశాబ్దాల వన దీక్షను గుర్తించిన ప్రభుత్వం 'పద్మశ్రీ' తో గౌరవించింది. ఖమ్మం జిల్లా చరిత్రలో పద్మశ్రీ పురస్కారం దక్కించుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో అరుదైన గౌరవం దక్కించుకున్నారాయన.1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అని కూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లికి చెందిన దరిపెల్లి రామయ్య చెట్లను ప్రాణ ప్రదంగా చూసుకునేవారు. మొక్కలు పెంచడానికి 60 ఏళ్లుగా అలుపెరగని శ్రమించారు. ఐదవ తరగతి చదువుకున్న రామయ్య.. తన టీచర్ జి.మల్లేశం ప్రభోదించిన మొక్కల పెంపకంతో లాభాలు పాఠం అతనిలో ఒక మహోత్తర కార్యానికి అంకురార్పణ చేసింది. అతడి ఆలోచనలను తన ఇంటి నుంచే ప్రారంభించారు. తన ఇంటిలోని 40 గుంటల స్థలంలో జీవనానికి ఒక చిన్న ఇంటిని నిర్మించుకొని మిగతా స్థలమంతా మొక్కలతో నింపి వాటి పెంపకానికి నడుం బిగించారు. తన నలుగురు పిల్లలతో సమానంగా ప్రతి మొక్కకు ప్రాణ ప్రదంగా చూస్తుంటూ పెద్దచేశారు. ఇంటిని చెట్లతో నింపి ఇంట గెలిచిన రామయ్య తన లక్ష్యాన్ని ఖమ్మం జిల్లాపై గురిపెట్టారు. రోడ్ల పక్కన పొదలలో కంపల మధ్య, గుట్టల మధ్య, ప్రభుత్వ కార్యాలయాలలో చర్చిలలో, మసీదులలో సాగర్ కాలవల పక్కన రైల్వే ట్రాక్ పక్కన ఒకటేమిటి కనిపించిన ప్రతి ఖాళీ స్థలంలోనూ విత్తనాలు చల్లి మొక్కలు పెంచడానికి అహర్నిశలు రామయ్య కృషి చేశారు.వారి మరణం తో ప్రకృతి ప్రేమికులు అభిమానులు కన్నీటి పర్యంతం అవుతూ వున్నారు వారు బౌధికంగా మన ముందు లేకున్నా ప్రతీ మొక్కలో చెట్టు లో తీగ లో వారు జీవించే వుంటారు వారికి మా సంతాపం వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుందాం అమర్ రహే రామయ్య

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**

## వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర వాళ్లు ఎందుకు ఉండాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** మతంలో చిచ్చుపెట్టి బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందనీ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు.చేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మైనారిటీలను అవమానిస్తున్న మోదీకి బుద్ధి చెప్పాలనీ అందుకు రేపు హైదరాబాద్ లిబర్టీ వద్ద నిరసన కార్యక్రమానికి భారీగా తరలి రావాలనీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఫయ్యూం ఖురేషి అజ్మతుల్లా హుస్సేన్ పిలుపు మేరకు ప్రతి ఇంటి నుంచి అందరూ కదిలి మన హక్కులను మనం కాపాడుకోవాలనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడీ తీసుకువచ్చిన ఉమ్మీద్ చట్టం వక్ఫ్ స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తాయని మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తాయని అన్నారు. ముస్లింల పట్ల కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. వక్ఫ్ బోర్డు లో స్త్రీలతో పాటు ముస్లిమేతర వాళ్లు ఎందుకు ఉండాలనీ అన్నారు. మోదీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి విరుద్ధంగా వక్ఫ్ బోర్డు బిల్లును సవరిస్తూ ఉభయ సభల్లో ఆమోదం చేసుకుంది అని అన్నారు. వక్ఫ్ ఆస్తులు కార్పొరేట్ సంస్థలకు కొల్లకొట్టే కుట్రల్లో భాగమే చట్ట సవరణ చేస్తున్నారని అన్నారు. మతతత్వ విధానాల ను రాజ్యాంగంలోకి చొప్పించి ముస్లింల హక్కులను హరించే చర్యలకు పాల్పడడం విచాకరం అన్నారు. వక్ఫ్ బిల్లును తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ ఏకమై కేంద్రంపై పోరాటం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి కేదారి మధు, యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం, మైనారిటీ ఉపాధ్యక్షులు ఫయాజ్, అనిల్, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులుగా మొరాయిస్తున్న సర్వర్లు.. ఆందోళనలో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు




**చట్టం, గోల్నాక:** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పథకానికి దరఖాస్తు చేసేందుకు ఈ నెల 14(సోమవారం) చివరి తేగా కాగా... గడువు లోపు దరఖాస్తు చేసుకునేందుకు లబ్ధిదారులు ఆన్ లైన్ సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు. అయితే గత నాలుగు రోజులుగా సర్వర్ మొరాయిస్తుండటంతో దరఖాస్తు చేసుకోవడం లబ్ధిదారులకు కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా దరఖాస్తు ఫారం పూర్తి చేయలేకపోతున్నారు. దరఖాస్తు ఫారం నమోదు సమయంలో వెబ్ సైట్ హ్యాంగ్ అవుతోంది. దాన్ని రీఫ్రెష్ చేస్తే మళ్లీ కొత్త ఫారం కనిపిస్తోంది. ఇది దరఖాస్తుదారులతో పాటు మీ సేవా నిర్వహకులకు కూడా చిరాకు కలిగిస్తోంది.అధికారుల అనాలిచిత నిర్ణయం...యువకుల పాలిట శాపం శనివారం ఈ నెల 12న(నేడు) రెండో శనివారంతో పాటు హనుమాన్ జయంతి, 13న ఆదివారం. ఈ రెండు రోజులు ప్రభుత్వ ఆఫీసులకు సెలవు. ఇక 14వ తేదీ సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ హాలిడే ప్రకటించింది. అందువల్ల సోమవారం కూడా ప్రభుత్వ ఆఫీసులు పని చేయవు. ఇప్పటికే దరఖాస్తు గడువు పొడగించిన ప్రభుత్వం ఈనెల 14 వ తేదీ చివరి గడువు ప్రకటించినప్పటికీ మూడు రోజులు పాటు వరుస సెలవులను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు చివరి తేదీని నిర్ణయించడం, మరోవైపు గత నాలుగు రోజులుగా సంబంధిత వెబ్ సైట్ సర్వర్లు మొరాయిస్తుండటం లబ్ధిదారులకు శాపంగా మారింది. మరి ఈ సమస్యలపై మరోసారి గడువు పొడిగిస్తారా లేదా.. సర్వర్లను సరి చేసి సమస్యను పరిష్కరించి సజావుగా దరఖాస్తు ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం కింద చిరు వ్యాపారులకు, (ఎకనామికలీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్) వారికి 100 శాతం రాయితీతో రూ.50,000 వరకు రుణం అందిస్తోంది. అంటే, ఈ మొత్తాన్ని తీసుకున్న వారు, ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. ఒక లక్ష రూపాయలలోపు రుణం తీసుకుంటే, 90 శాతం రాయితీ ఇస్తారు. అంటే, రూ.1,00,000 రుణం తీసుకుంటే, లబ్ధిదారుడు కేవలం రూ.10,000 మాత్రమే తిరిగి చెల్లిస్తే సరిపోతుంది. రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల మధ్య రుణం తీసుకుంటే, 80 శాతం రాయితీ లభిస్తుంది. ఉదాహరణకు, రూ.2,00,000 రుణం తీసుకుంటే, రూ.40,000 చెల్లిస్తే చాలు. రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల లోపు రుణాలకు 70 శాతం రాయితీ ఉంటుంది. అంటే, రూ.4,00,000 రుణం తీసుకుంటే, రూ.1,20,000 తిరిగి చెల్లించాలి. ఈ విధంగా రుణ రాయితీలు యువతకు స్వయం ఉపాధిని సులభతరం చేస్తాయి. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఈ రుణాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సహా ఈబీసీ వర్గాల యువతకు అందుబాటులో ఉంటాయి. చిన్న దుకాణాలు, సర్వీస్ సెంటర్లు, ఇతర చిరు వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశంగా మారుతోంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.6 వేల కోట్లను బడ్జెట్ లో కేటాయించింది. దీని ద్వారా 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరనుంది. ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి..ఏప్రిల్ 15 నుంచి మే 31 మధ్యలో వాటిని పరిశీలించనున్నారు. ఎంపికైన లబ్ధిదారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రుణ మంజూరు పత్రాలు ఇస్తారు. ఈ పథకం ద్వారా యువత ఆర్థికంగా స్వతంత్రులు కావడమే కాక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## గులాబీ జెండా పట్టి.. గుండెలకు హత్తుకుందాం.. దుమ్మురేపుతున్న రసమయి పాట..



**చట్టం, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఈ ఏప్రిల్ 27వ తేదీకి 25 ఏండ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇక రజతోత్సవ సభకు సంబంధించి ఇప్పటికే ఆయా జిల్లాల నాయకులతో కేసీఆర్ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. జిల్లాల్లో కూడా రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు, వాల్ రైటింగ్స్‌తో పాటు తదితర కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి.ఇక రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కళాకారులు కూడా నడుం బిగించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రజతోత్సవ సభ పాటను రూపొందించారు. గులాబీ జెండా పట్టి.. గుండెలకు హత్తుకుందాం.. అంటూ రసమయి తన గాత్రంతో దుమ్మురేపారు. ఊరు వాడా కదులుదాం.. ఓరుగల్లుకు పోదాం. గులాబీ జెండా.. కేసీఆరే మనకు అండా దండా అంటూ రసమయి ఆలపించారు. ఇక ఈ పాటలో కేసీఆర్ పదేండ్ల ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. పోదాం ఎంత దూరమైన పోదాం.. ప్రజల కోసం పని చేయాలి.. ప్రజల హక్కుల కోసం పని చేయాలి.. వారి ఆశలు అడియాశలు కాకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల పరిరక్షణనే బీఆర్ఎస్ ప్రథమక కర్తవ్యం.. అని కేసీఆర్ చెప్పిన మాటలను కూడా ప్రస్తావించారు. ప్రస్తుతం ఈ పాట తెలంగాణను షేక్ చేస్తోంది. మరి మీరు కూడా ఆలకించండి..

## ఫోన్ మాట్లాడతామని సెల్ ఫోన్ తీసుకున్న యువకులు

**చట్టం:శంకరపట్నం :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఫోన్ మాట్లాడతామని ఆర్టీసీ డ్రైవర్ సెల్ ఫోన్ తీసుకొని యువకులు ఉడాయించిన సంఘటన వెలుగు చూసింది. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన నరహరి సాయి రెడ్డి (కోరుట్ల) మెట్పల్లి డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మొలంగూర్ గ్రామంలో ముగ్గురు యువకులు ఆర్టీసీ డ్రైవర్ సాయి రెడ్డికి తారసపడ్డారు. ఫోన్ చేసుకుంటామని సాయి రెడ్డి వద్దనున్న సెల్ ఫోన్ తీసుకొని ముగ్గురు యువకులు మోటార్ సైకిల్ పై ఉడాయించారు. దీంతో సమీపంలోని ఇంటికి వెళ్లి తన మోటార్ సైకిల్ తో సెల్ ఫోన్ తో పరారైన యువకులను వెంబడించి జమ్మికుంటలో పట్టుకున్నాడు. వెయ్యి రూపాయలు ఇస్తే సెల్ ఫోన్ ఇస్తామని ఆ యువకులు తేల్చిచెప్పారు. దీంతో డబ్బులు ఇవ్వలేనంటూ ఆర్టీసీ డ్రైవర్ సాయి రెడ్డి స్పష్టం చేశాడు. కాగా ఇంట్లో బ్యాగ్ పెట్టి హడావిడిగా మోటార్ సైకిల్ పై వెళ్లిన సాయి రెడ్డి కోసం తన భార్య సాయి రెడ్డి ఫోన్ కు ఫోన్ చేయగ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో కంగారు పడ్డ సదరు మహిళ 100 నెంబర్ కు డయల్ చేసింది. కాగా కేశవపట్నం పోలీసులు స్పందించలేదు అయితే సాయి రెడ్డి వారిని వెంబడించి జమ్మికుంటలో సదరు యువకులను పట్టుకున్నాడు. అయినప్పటికీ డబ్బులు ఇవ్వలేదని సాకుతో జమ్మికుంటలో సాయిరెడ్డి కళ్ళు గప్పి ముగ్గురు యువకులు పరారయ్యారు. శనివారం కేశవపట్నం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తే జమ్మికుంటలో ఇవ్వాలని ఇక్కడి పోలీసులు సూచించారు. జమ్మికుంట పోలీసులు కూడా ఫిర్యాదు తీసుకోకపోవడంతో ఆయన సీసీ ఫుటేజ్ లను సేకరించాడు.కాగా ఫోన్ చేసుకుంటామని ఫోన్ తో ఉడాయించిన ముగ్గురు యువకులను పట్టుకొని సెల్ ఫోన్ ఇప్పించాలని బాధితుడు కోరుతున్నాడు.

## ఎంపీడీవో హుస్సేన్ గుండెపోటుతో మృతి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల అభివృద్ధి అధికారి మహ్మద్ హుస్సేన్ శనివారం రోజున గుండెపోటుతో మృతి చెందారు పరకాల పట్టణానికి చెందిన మమ్మద్ హుస్సేన్ గతంలో చిట్యాల మండల ఎంపీడీవోకార్యాలయంలో టైపిస్టు ఉద్యోగం ప్రథమ స్థానం ప్రారంభించి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాదిలో ఎంపీడీవో గా ప్రమోషన్ పై వచ్చి శుక్రవారం రోజున అనారోగ్యంతో అవస్థకు గురై సెలవు పైవెళ్లారు హుస్సేన్ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ బయలుదేరాగా మార్గమధ్యలో గుండె పోటుతో మృతి చెందినట్లు ఎంపీడీవో హుస్సేన్ మృతి పట్ల యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వారికి నిజమైన నివాళులర్పిస్తున్నట్లు, మొగుళ్లపల్లి మండలం అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు ఎనలేని సేవ చేస్తూ వారి మరణం తీరనిలోటని వారి ఆత్మ శాంతి చేకూర్చాలని వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.

## వీర హనుమాన్ శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ శోభాయాత్రలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆయనతోపాటు బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, బిజెపి నిజామాబాద్ నగర మాజీ అధ్యక్షులు ఎండల సుధాకర్, రవికుమార్ నారాయణ యాదవ్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో హనుమాన్ జయంతి..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** గొల్లపల్లి గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ అభివృద్ధి కమిటీ,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమంతునికి చంద్రం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



**చట్టం /పరకాల :** పరకాల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ అన్నారు. ఖమ్మంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజులపాటు మహాసభలు జరగనున్నాయని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, అజయ్ కుమార్, ప్రణయ్, విజయ్, బంటి పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ హనుమాన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని రామగుండం ప్రాంతంలోని పలు దేవాలయాలను సందర్శించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్న ఆయన, రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని హనుమంతుని ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతు "రామగుండం ప్రజలపై ఆంజనేయ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించి, ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఇందులో స్థానిక కార్పొరేషన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
ఆదివారం
13.04.2025


# ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం




**చట్టం/హనుమకొండ:** ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్న చోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండలో దారుణం.. కలర్ ల్యాబ్ ఓనర్ సురేశ్ హత్య



**చట్టం, నీలగిరి,:** నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా..? అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.

## శ్రీశైలంలో ఘనంగా అక్కమహాదేవి జయంత్యోత్సవం



**చట్టం, శ్రీశైలం :** మల్లికార్జున స్వామి భక్తుల్లో ఒకరైన శివశరణి అక్కమహాదేవి జయంత్యోత్సవాన్ని శనివారం దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి వారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర విశేషపూజలు నిర్వహించారు. మొదట జయంత్యోత్సవ సంకల్పం పఠించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ చేశారు. అనంతరం స్తోత్రపఠనతో అక్కమహాదేవి వారిని పంచామృతాలతోనూ, ఆలయ ప్రాంగణంలోని మల్లికాగుండ జలంతోనూ అభిషేకం నిర్వహించారు. చివరగా అక్కమహాదేవి వారికి పుష్పాంజలి సమర్పించారు. కాగా, 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తుల్లో అక్కమహాదేవి ఒకరు. వీరవిరాగిణిగా పేరొందిన అక్కమహాదేవి, శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ భాగస్వామిగా భావించి తరించింది.శ్రీశైల మల్లికార్జునుడిపై ఎన్నో వచనాలను చెప్పిన అక్కమహాదేవి సంస్కృత, కన్నడ భాషల్లో ఎంతో ప్రవీణురాలుగా చెబుతుంటారు. కన్నడ వచన సారస్వతంలో ఈమెను విశిష్ట వచనా రచయిత్రిగా సాహితీవేత్తలు పేర్కొంటారు. ఇప్పటికీ అక్కమహాదేవి వచనాలు శివశరణాలనే పేరుతో ఎంతో ప్రచారంలో ఉన్నాయి. ఈ వచనాలలో మధుర భక్తి కాకుండా జ్ఞాన, వైరాగ్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు కనిపిస్తాయి. శ్రీశైల మల్లికార్జునునిలో ఐక్యం కావాలనే చిరకాలవాంఛ గల అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. ప్రస్తుతం అక్కమహాదేవి గుహలుగా పిలువబడుతున్న ఇక్కడి గుహల్లోనే కొంతకాలం తపస్సు చేసిన ఈ సాధకురాలు.. ఇక్కడి కదళీవనంలో మరికొంతకాలం తపస్సు చేసి సిద్ధి పొందింది. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. అక్కమహాదేవి జయంతి ఉత్సవం సందర్భంగా సాయంత్రం భ్రామరీ కళావేదికపై అక్కమహాదేవి జీవిత విశేషాలపై డాక్టర్ ఎం మహంతయ్య ప్రవచన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

## వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని రథోత్సవం



**చట్టం, తిరుపతి :** ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు.కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. కాగా నిన్న రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణం తరువాత గజవాహనంపై సీతారాములు భక్తులకు దర్శనమిచ్చారు. సీతారాములు మాత్రమే కలిసి విహరించే ఈ వాహనానికి ఎంతో విశిష్టత ఉంది. వాహన సేవలో టీటీడీ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

**చట్టం:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈరోజు ఉదయం 11 గంటలకు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ సంవత్సరం ఏపీ ఇంటర్ పరీక్షలు మార్చి 20వ తేదీన పూర్తయ్యాయి. పరీక్షలు ముగిసిన వెంటనే బోర్డు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను ప్రారంభించింది. ఫలితాలను త్వరగా ప్రకటించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. మొత్తం 25 కేంద్రాల్లో మార్చి 17 నుంచి మూల్యాంకనం ప్రారంభమై, నాలుగు దశల్లో పూర్తయింది. కంప్యూటరీకరణ ప్రక్రియ కూడా సమర్థవంతంగా పూర్తవడంతో ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 10 లక్షలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.



## ధాన్యం కొనుగోళ్లకు సమాయత్తం
## మూడు లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

- **321 సెంటర్ల ప్రారంభానికి సన్నాహాలు**
- **కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు**
- **యాసంగిలోనూ సన్నాలకు రూ. 500 బోనస్**
- **మద్దతు ధరలపైనే రైతుల పెదవి విరుపు**



**చట్టం, మంచిర్యాల:** యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. జిల్లాలో ఇంకా పూర్తిస్థాయిలో వరి కోతలు ప్రారం భం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు సన్నాహాలు చే స్తున్నారు. గతంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఆలస్యం కావడంతో వర్షాలు పడి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. దాన్ని దృష్టిలో ఉంచుకొని అ ధికా రులు ముందస్తుగా చర్యలు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**పెరిగిన వరి సాగు...**

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి రబీ సీజన్ లో వరి సాగు జిల్లాలో ఘననీయంగా పెరిగింది. జి ల్లాలో లక్షా 21వేల 702 ఎకరాల్లో వరి పంట సా గైంది. ఇందులో దొడ్డు రకం లక్షా 14 వేల 774 ఎక రాలు కాగా, సన్న రకం 6928 ఎకరాల్లో సాగైంది. గత సీజన్‌లో లక్షా 75వేల మెట్రిక్ టన్నులు అంచనా వే యగా, ఈ సీజన్‌లో ఏకంగా 3 లక్షల 40వేల 301 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వే స్తున్నారు. ఇందులో దొడ్డు రకం 3 లక్షల 23వేల 639 మెట్రిక్ టన్నులు కాగా, సన్నరకం ధాన్యం 16 వేల 662 మెట్రిక్ టన్నులు వస్తుందని భావిస్తున్నా రు. కొంతమంది మిల్లరు నేరుగా ధాన్యం సేకరించే అవకాశం ఉండటంతో కొనుగోళ్ల లక్ష్యం కొంతమేర తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

**పనిచేసిన బోనస్ మంత్రం....**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువా త సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేం దుకు రైతులకు అధనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించింది. గత సీజన్ నుంచి ప్రారంభ మైన బోనస్ చెల్లింపులు యాసంగి సీజన్‌లోనూ కొన సాగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ధాన్యం క్వింటా ధర సగటున రూ. 2800 వరకు గి ట్టుబాటు అవుతుండటంతో రైతులు సన్నరకాల సాగువైపు మొగ్గు చూపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నాలకు బోనస్ అందడంతో యాసంగిలో రైతులు సన్నాల సాగువైపే మొగ్గు చూపారు.

## జ్యోతిబా పూలే ఆశయాలు సాధించాలి



**చట్టం, భువనగిరి గంజ్:** జ్యోతిబా పూలే ఆశయాలు సాధించాల ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సాంఘిక దురాచారాలపై పోరాడిన గొప్ప యోధుడు జ్యోతిబా పూలే అన్నారు. ప్రతీ ఒక్కరు ఆయన స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో పూలే భవనం నిర్మించుకుందామన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేసిన మొట్టమొద టి ఉపాధ్యాయుడు జ్యోతిబా పూలే అని అన్నారు. సభ అనంతరం అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అవేజ్ చిస్తీ, ఆర్డీవో కృష్ణారెడ్డి, బీసీ జిల్లా సంక్షేమ అధికారులు యాదయ్య, నాగిరెడ్డి, శ్యాంసుందర్, మున్సిప ల్ కమిషనర్ రాజలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు, ఆనం ద్,ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు కొత్త నరసింహ, బాలరాజు, బట్టు రాంచంద్ర య్య, బర్రె జహంగీర్, రత్నపురం బలరాం, ఏశాల అశోక్, ఎండీ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందిస్తాం



**చట్టం:** ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.డీవీఎస్ఎల్ నరసింహం అన్నారు. శనివారం కర్నూలుకు వచ్చిన ఆయన కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణంలోని కాన్ఫరెన్స్ హాల్లో హెచ్ఓడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరోగ్య సేవల పట్ల ప్రజలందరూ సంతృప్తి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న ఆదోని, పులివెందుల, మదనపల్లె, మార్కాపురం మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. రాష్ట్రంలోని 17 టీచింగ్ హాస్పిటల్స్‌లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఓపీడీ బ్లాక్ విషయం వైద్యఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. క్రైం కేసుల్లో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేస్తున్నారని, బయటి సమాజానికి ఇది మాత్రమే కనిపిస్తుందని, తెర వెనుక మాత్రం ఫోరెన్సిక్ వైద్యులే ఉన్నారన్నారు. చాలా కేసుల్లో డాక్టర్ల పోస్టుమార్టం నివేదికలు ఆధారంగా సాక్ష్యాలు లభిస్తాయని, అందుకే పోలీసులు, ఫోరెన్సిక్ వైద్యుల మధ్య బంధం నెలకొందన్నారు. ప్రిన్సిపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.కే.చిట్టినరసమ్మ, డా.కే.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గతంలో పోలిస్తే ఫోరెన్సిక్ విభాగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా.సీఎస్ కృష్ణప్రకాష్, రిటైర్డు ఫోరెన్సిక్ ప్రొ.డా.వీరనాగిరెడ్డి, ఏపీఏఎఫ్ఎంటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.సుబ్బరావు, వివి రాష్ట్రాల నుంచి వచ్చిన వైద్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ సర్వ జగత్ రక్షకుడు : హరీశ్‌రావు



**చట్టం, సిద్దిపేట :** హనుమాన్ విజయోత్సవం సందర్భంగా సిద్దిపేటలో రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగిన హనుమాన్ మాలధారణ స్వాముల భిక్షా కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు.సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పల్లకి సేవలో హనుమాన్ స్వాములతో కలసి హరీశ్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.సందర్భంగా ఆంజనేయ స్వామి సీతా దేవిని శ్రీరామచంద్ర స్వామికి అప్పగించిన సందర్భంగా హనుమాన్ సేవలు అమోఘమని శ్రీ రాముడు ఆంజనేయున్ని మెచ్చుకొని సన్మానం చేసిన రోజు హనుమాన్ విజయోత్సవం అని అన్నారు. హనుమాన్ సర్వ జగత్ రక్షకుడన్నారు. హనుమాన్ స్వామి అనుగ్రహంతో అన్నింటా శుభం కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారణ స్వాములతో కలసి భిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాతావరణశాఖ కీలక అప్‌డేట్..
## తెలంగాణలో మూడురోజులు వానలేనట..!



**చట్టం:** రాష్ట్రంలో వైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఎండలు పెరుగుతుండడంతో జనం వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక అప్‌డేట్‌ని అందించింది. తెలంగాణలో రాగల మూడురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. పశ్చిమ రాజస్థాన్ నుంచి విదర్భ వరకు ఉన్న ద్రోణి ప్రస్తుతం పశ్చిమ రాజస్థాన్ నుంచి తూర్పు రాజస్థాన్ మీదుగా కోస్తాంధ్ర వరకు కొనసాగుతోందని, ఉపరితల ఆవర్తనం వాయువ్య మధ్యప్రదేశ్‌విదర్భ మీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఎగువ ఉపరితల ఆవర్తం నుంచి ఒక ద్రోణి ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, పరిసర ప్రాంత్రాల మీదుగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది.ఇదిలా ఉండగా.. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని హెచ్చరించింది. 13న మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. 14న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## 50 రోజులుగా శ్రమిస్తున్నా.. ఎస్ఎల్‌బీసీలో
## లభించని మృతదేహాల ఆచూకీ




**చట్టం, అచ్చంపేట :** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం (SLBC Tonnel) ప్రమాదంలో చిక్కుకున్న మిగిలిన ఆరుగురి మృతదేహాలు వెలికితీతకు సహాయక చర్యలు 50వ రోజుకు చేరుకున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఫిబ్రవరి 22న ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగిన ఘటన తెలిసిందే.టన్నెల్లో విధులు నిర్వహించడానికి కార్మికులు, ఇంజినీర్లు, మిషన్ ఆపరేటర్లు 50 మంది లోపలికి వెళ్లగా ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టం మీద 42 మంది ప్రాణాలతో బయటపడ్డారు. మిగిలిన ఎనిమిది మంది లోపల జల సమాధి అయ్యారు. 8 మంది మృతదేహాలలో 16వ రోజు పంజాబ్ (Punjab) రాష్ట్రానికి చెందిన మిషన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్, 25వ రోజున యూపీకి (UP) చెందిన కంపెనీ ఇంజినీర్ మనోజ్ కుమార్ మృతదేహాలను వెలికి తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగిలిన ఆరుగురి కోసం కేంద్ర, రాష్ట్ర 12 సంస్థలకు చెందిన రెస్క్యూ సిబ్బంది (Rescue Team) నిరంతరం అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యల్లో అడ్డంకులను అధిగమిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. 50 రోజులుగా అక్కడే ఉంటూ మృతదేహాలను వెలికి తీయడమే లక్ష్యంగా రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్న కానీ మృతదేహాలకు సంబంధించి ఎలాంటి ఆచూకీ నేటికి లభించలేదు. కొనసాగుతున్న సహాయక చర్యలు ఎస్ఎల్‌బీసీ , సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరించారు. సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రతి రోజూ సమీక్ష నిర్వహిస్తూ, ఏ రోజుకారోజు సహాయక చర్యలకు కావలసిన సామాగ్రిని, సిబ్బందిని సిద్ధం చేస్తున్నామని వివరించారు. ప్రతి రోజూ మూడు షిఫ్టుల్లో సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటు సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు తెలియజేశారు .

## రేవంత్ రెడ్డికి భారీ షాక్.. కాంగ్రెస్‌కు మాజీ ఎమ్మెల్సీ రాజీనామా



**చట్టం, హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి ఓ మాజీ ఎమ్మెల్సీ రాజీనామా చేశారు. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి వల్లే ఆ మాజీ ఎమ్మెల్సీ పార్టీని వీడినట్లు సమాచారం. మరి ఆ మాజీ ఎమ్మెల్సీ ఎవరంటే కపిలవాయి దిలీప్ కుమార్.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కపిలవాయి దిలీప్ కుమార్.. తాజాగా పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆయన రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జయంత్ చౌదరి సమక్షంలో కపిలవాయి దిలీప్ కుమార్ ఆర్ఎల్డీ కండువా కప్పున్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ తెలంగాణ, మహారాష్ట్ర ఇంచార్జ్‌గా కపిలవాయి దిలీప్ కుమార్‌ను అధ్యక్షుడు జయంత్ చౌదరి నియమించారు. ఈ సందర్భంగా జయంత్ చౌదరికి కపిలవాయి దిలీప్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే
## ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి: హరీశ్ రావు



**చట్టం, సిద్దిపేట:** రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (Harish Rao) డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు పంటపెట్టుబడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు.. మొత్తం రూ.14 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు.

